



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం

ద్వి భాషా దినపత్రిక


ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 163 | శనివారం 21 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 163 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 21 SATURDAY february 2026 | PAGES : 8 | Rs :2-00


# ఆ రోజు త్వరలోనే వస్తుంది: ఢిల్లీ ఏఐ సమ్మిట్ లో సీఎం చంద్రబాబు

- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్: అమరావతి క్వాంటం వ్యాలీగా మారుతుందని ధీమా వ్యక్తం చేసిన సీఎం
- గూగుల్ రాకతో విశాఖ ఏఐ డేటా హబ్‌గా ఎదుగుతుందని వెల్లడి: క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు తయారు చేసేలా ఏపీలో ఎకోసిస్టం
- ప్రధాని మోదీ ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళతామని స్పష్టీకరణ



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో ప్రపంచ పటంలో నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తన దార్శనికతను ఆవిష్కరించారు. సమీప భవిష్యత్తులోనే అమరావతి 'క్వాంటం వ్యాలీ'గా, విశాఖపట్నం 'ఏఐ డేటా హబ్'గా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ప్రధాని మోదీ ఆకాంక్షకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ తన వంతు పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు.ఢిల్లీలోని భారత్ మండపంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో భాగంగా శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. 'కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం' అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "త్వరలోనే అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుంది. కేవలం వినియోగించుకోవడమే కాకుండా, ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను తయారు చేసి, ఎగుమతి చేసేలా ఇక్కడ ఒక ప్రత్యేకమైన క్వాంటం ఎకో సిస్టంను రూపొందిస్తున్నాం" అని వివరించారు. గూగుల్ వంటి దిగ్గజ సంస్థల రాకతో విశాఖపట్నం ఒక కీలకమైన ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు.పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా 'సావరిన్ ఏఐ'ని వినియోగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, డీప్ టెక్నాలజీ రంగంలో ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ వంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని, ఈ రంగాల్లో భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలు సాధిస్తుందన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని, ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందుంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

# ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పడంపై పురందేశ్వరి ఫైర్



అమరావతి:కాంగ్రెస్ పార్టీ తీరు దేశానికి తీవ్ర అవమానకరంగా ఉందని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్రస్థాయిలో విమర్శించారు. భారత్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా గ్లోబల్ ఏఐ సమ్మిట్‌ను నిర్వహిస్తుంటే, కాంగ్రెస్ పార్టీ మాత్రం గందరగోళం సృష్టించిందని ఆమె మండిపడ్డారు. దేశ గౌరవాన్ని పక్కనపెట్టి, అంతర్జాతీయ వేదికపై భారత్‌ను అగౌరవపరిచేలా వ్యవహరించిందని ఆరోపిం చారు.ఈ విషయంపై ఆమె మాట్లాడు తూ.. "భారత్ తన సాంకేతిక నాయకత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే సమయంలో, రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ కార్యకర్తలు సమ్మిట్ వేదిక వద్ద చొక్కాలు విప్పి గందరగోళం సృష్టించారు. అంతర్జాతీయంగా మన దేశాన్ని అవమానిం చడానికే ఉద్దేశపూర్వకంగా ఈ చర్యకు పాల్పడ్డారు," అని పురందేశ్వరి పేర్కొన్నారు.భారత్ ఒక టెక్నాలజీ దిగ్గజంగా ఎదిగేందుకు కృషి చేస్తున్న తరుణంలో ఇలాంటి ప్రవర్తన దేశ పతనానికి దారితీస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "రాజకీయ వ్యతిరేకత ఉండొచ్చు, కానీ దాని కోసం దేశ ప్రతిష్ఠను ప్రపంచవ్యాప్తంగా దిగజార్చడం సరికాదు. ఇలాంటి చర్యలను భారత్ సహించదు" అని పురందేశ్వరి స్పష్టం చేశారు.

# హిందూపురంలో బాలయ్యకు నివాసం

## కొత్త ఇంటి నిర్మాణానికి భార్యతో కలసి శంకుస్థాపన



హిందూపురం : హిందూపురం శాసనసభ్యులు, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ సొంతింటి కల నెరవేర్చుకుంటున్నారు. శుక్రవారం సతీమణి వసుంధర దేవితో కలిసి ఎమ్మెల్యే బాలకృష్ణ సొంతింటి నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. హిందూపురంలో హ్యాట్రిక్ విజయంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణ ఇన్ని రోజులు ఇక్కడ అద్దె ఇంట్లోనే ఉంటున్నారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురంలో ఓ ఇంటి వాడవుతున్నారు. 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా గెలిచిన ఎమ్మెల్యే బాలకృష్ణ.. నియోజకవర్గ పర్యటనకు హైదరాబాద్ నుంచి వచ్చి వెళుతుంటారు. అయినా నియోజకవర్గ ప్రజలు కానీ, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే బాలకృష్ణ ఎప్పుడు హిందూపురం వచ్చిన అంతే ఉత్సాహంతో ఉంటున్నారు. ఇటీవల ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్యే బాలకృష్ణపై సంచలన ఆరోపణ చేశారు. హైదరాబాదులో ఉండే బాలకృష్ణ, హిందూపురంలో పరిపాలిస్తున్నారంటూ విమర్శించారు. వారు చేసిన కామెంట్స్ హిందూపురంలో ప్రకంపనలు పుట్టించాయి. ప్రత్యర్థులకు హిందూపురంలో తాను స్థానికుడిని కాదు అని చేస్తున్న వ్యాఖ్యలకు.. అవకాశం ఇవ్వకూడదని ఎమ్మెల్యే బాలకృష్ణ నిర్ణయించుకున్నారు. దీంతో హిందూపురం పట్టణంలో సొంతింటి నిర్మాణానికి సిద్ధమయ్యారు. హిందూపురం సమీపంలోని వన్నమ్మ కాలనీలో సర్వే నెంబర్ 445లో 81 సెంట్ల భూమిని ఎమ్మెల్యే బాలకృష్ణ కొనుగోలు చేశారు. ఆ స్థలంలో మూడంతస్తుల భవనంతో పాటు.. స్విమ్మింగ్ పూల్, ఆహ్లాదకరమైన ఉద్యానవనం, ఇతర సౌకర్యాలతో ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు సమాచారం. తమ అభిమాన నటుడు, హ్యాట్రిక్ విక్టరీ కొట్టిన ఎమ్మెల్యే బాలకృష్ణ కొత్త ఇల్లు ఎలా ఉంటుందో అని హిందూపురంలో ప్రతి ఒక్కరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# పోలీస్ క్రీడలు ప్రారంభించిన మంత్రి అనిత

## పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని వెల్లడి




అమరావతి: అమరావతిలోని మంగళగిరి 6వ బెటాలియన్ ఏపీఎస్పీ వేదికగా జరిగిన రెండవ ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్ టోర్నమెంట్‌ను ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజా భద్రత కోసం 24 గంటలు శ్రమించే మన పోలీసు సోదరులకు మానసిక ఉల్లాసం మరియు ఐక్యతను పెంపొందించడానికి ఇటువంటి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సుమారు 6 రాష్ట్రాల నుండి వచ్చిన 10 జట్లకు శుభాకాంక్షలు తెలుపుతూ.. క్రీడల్లో గెలుపోటముల కంటే క్రీడా స్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మన అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్న తరుణంలో, ఇలాంటి జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాలు ఇక్కడ జరగడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఫిబ్రవరి 20 నుండి 24 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది.

# గోదావరి పుష్కరాలకు భారీగా ఏర్పాట్లు

## నది కాలుష్యం కాకుండా కాపాడుతాం

## అసెంబ్లీలో మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి



అమరావతి,: ఏపీ అసెంబ్లీ సమావేశాలుఏడో రోజు ప్రారంభ మయ్యాయి. సభ మొదలైన వెంటనే డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. గోదావరి పుష్కరాల సందర్భంగా నది కాలుష్యం జరగకుండా తీసుకునే చర్యలపై ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానమిచ్చారు. 2027 జూన్ 26 నుంచి జులై 7 వరకు 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలు జరుగనున్నాయని తెలిపారు. ఈ పుష్కరాల్లో నది పవిత్రతను కాపాడటం సహా కాలుష్యాన్ని నియంత్రించేలా ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తుందని అన్నారు. డ్రెయిన్లతో పాటు, పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యం వల్ల నదికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. భక్తుల రద్దీ పెరిగే అంచనాతో స్నాన ఘట్టాల సంఖ్యను పెంచామని వివరించారు. వివిధ శాఖల సమన్వ యంతో నది కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటు న్నా మని చెప్పారు. కాలుష్య నియంత్రణ మండలి సూచనలను కూడా పాటిస్తామని తెలిపారు. గోదావరి నది పవిత్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కొన్ని చోట్ల జంతు కళేబరాలు, పౌల్ట్రీ వ్యర్థాలను నీటి వనరుల్లో కలిపే స్తున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని నిమ్మల రామానాయుడు అభిప్రాయపడ్డారు.

# తొందరేమీ లేదు..అన్నింటికి మూల్యం తప్పదు

## తన ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించిన అంబటి



గుంటూరు: తొందరేమీ లేదు.. అన్నింటికి మూల్యం చెల్లించుకునే సమయం వస్తుందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పర్మిషన్ తీసుకునే నల్లపాడు వెంకటేశ్వరస్వామి గుడికి వెళ్లాను. టీడీపీ నేతలు కర్రలు, రాడ్లు తీసుకుని నా కారు మీదకు వచ్చారు. టీడీపీ నేతలు కట్టిన ఫ్లెక్సీని చించలేదు. ఇది మంచి సాంప్రదాయం కాదని చెప్పా. గూండాలు 4 గంటల పాటు బీభత్సం సృష్టిస్తే పోలీసులు ఏం చేశారని అంటూ ఆయన ప్రశ్నించారు. పోలీసులు, గూండాలు ఏకమై దారుణంగా ఇంటిపై దాడి చేశారు. ఆ మాట అనడాన్ని నా అంతరాత్మ ఒప్పుకోలేదు.. నేను బాధపడ్డాను. టీడీపీ నేతలు తిడుతున్నారనే ఉద్దేశంతో మాట అన్నాను. బ్యాచ్‌లుగా బ్యాచ్‌లుగా నా ఇంటిపై దాడి చేశారు. ఇంట్లో నా పిల్లలు, నా మనవళ్లు ఉన్నారు. పోలీసులు సాక్షిగానే నా ఇంటి మీద దాడి చేశారు. నాలుగు గంటల పాటు నా ఇంటి మీద కరాళ నృత్యం చేశారు. పోలీసులు రక్షణ కల్పించలేక పారిపోండి అన్నారు. ఇదిలావుంటే అక్రమ కేసులో అరెస్ట్ అయ్యి.. బుధవారం బెయిల్‌పై విడుదలైన అంబటి రాంబాబు తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. తనపై టీడీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు, టీడీపీ రౌడీ మూకలు తన ఇంటిని ధ్వంసం చేసిన తీరు, హత్యాయత్నం, పోలీసుల నిర్లిప్త వైఖరి, కొంతమంది పోలీసు అధికారుల అత్యుత్సాహం వంటి అంశాలను వైఎస్ జగన్‌కు వివరించారు. తప్పుడు కేసులపై ఆందోళన చెందాల్సిన అవస రం లేదని, చట్టపరంగా ఎదుర్కొందామని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. అధికార పార్టీకి ఒత్తాసు పలుకుతూ వ్యవహరిస్తున్న కొంతమంది పోలీసు అధికారుల తీరును జగన్ తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల పక్షాన, ప్రజల తరుపున చేస్తున్న పోరాటంలో ఎదురయ్యే ఆటంకాలు, వేధింపులు ధీటుగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలుద్దామని, పార్టీ నాయ కులు, క్యాడర్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలి పారు. ఈ భేటీలో అంబటితో పాటు ఎంపీ పిల్లి సుభాష్ చంద్ర బోస్, మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ పాల్గొ న్నారు.అనంతరంఆయనమీడియా సమావేశంలో మాట్లాడారు.

# తిరుమలకు నెయ్యి సరఫరాపై వైసిపి వాయిదా తీర్మానం

## చర్చ జరిగితేనే నిజాలు తెలుస్తాయన్న విపక్షనేత బొత్స



అమరావతి: మండలిలో వైఎస్సార్‌సీపీ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. తిరుపతి లడ్డూ ప్రసాద అంశం, హెరిటేజ్ సంస్థకి అనుబంధంగా ఉన్న ఇందాపూర్ డెయిరీ, టీటీడీకి నెయ్యి సరఫరా చేయడంపై సభలో చర్చించాలని కోరుతూ వాయిదా తీర్మానం చేశారు. శాసనమ ండలికి ర్యాలీ వచ్చిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు.. భోలే బాబా.. చంద్రబాబా.. చంద్రబాబా.. ఆలీబాబా అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు నినాదాలు చేశారు. ఇందాపూర్, హెరిటేజ్ లింకులపై చర్చించాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేసింది. శ్రీవారి లడ్డూపై చంద్రబాబు నిందలు మోపారని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. దేవదేవుడి ధనాన్ని లూటీ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. బాబు ప్రభుత్వం పెట్టిన డొల్ల బ్జడెట్‌పై చర్చ జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎడిటోరియల్

## గ్రామ, పట్టణాల అభివృద్ధి లక్ష్యం కావాలి !

గ్రామాలు, పట్టణాల ఎన్నికలు పూర్తిక ఆవడంతో ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి సాగించే బాధ్యత సిఎం రేవంత్‌పై ఉంది. ఎన్నికల్లో ఎన్ని రాజకీయాలు చేసినా, అభివృద్ధి విషయంలో సమన్వయంతో అందరినీ కలుపుకుని పోవాల్సి ఉంటుంది. రానున్నది వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాల్సి ఉంది. మంచినీరు, పారిశుద్యం లాంటి సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గ్రామస్థాయిలో అవినీతి విపరీతంగా ఉంది. పంచాయితీ వ్యవహారాలను, మున్సిపల్ వ్యవహారాలను పారదర్శకంగా సాగించాలి. పూర్తిస్థాయి కంప్యూటీకరణతో పనులను వేగంగా జరిగేలా చూడాలి. ఎందుకంటే అవినీతిరహిత, పారదర్శక పాలన అన్నది గ్రామాల నుంచే ప్రారంభం కావాలి. మున్సిపాలిటీల్లో కూడా పారదర్శక విధానాలకు పెద్దపీట వేయాలి. మంచినీరు, పారిశుధ్య పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిధుల విడుదలలో కూడా రాజకీయాలు లేకుండా చూడాలి. గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర అత్యంత కీలకం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు, మున్సిపల్ ఛైర్మన్లకు పాలనా పరమైన అవగాహన కల్పించాలి. ఇప్పటికే పంచాయతీల సర్పంచ్‌లకు విడతల వారీగా శిక్షణ అందిస్తున్నారు. మున్సిపల్ ఛైర్మన్లకు, వైఎస్ ఛైర్మన్లకు కూడా శిక్షణ అందించాలని సిఎం నిర్ణయించారు. అందువల్ల పాలనా పరంగా ప్రజలకు సేవ చేసేలా శిక్షణ ఇవ్వాలి. చేయిచాపే విధానాలకు స్వస్తిపలకాలి. ఈ విషయంలో వారికి కఠినమైన ఆదేశాలు ఇవ్వాలి. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్పంచ్‌లు గ్రామంలో జరుగుతున్న ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఇకపోతే కొత్తగా కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గాలకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇచ్చిన హామీలను నెరవేర్చడం సవాల్‌గా మారనుంది. పట్టణాల్లో ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు కంపుకొడుతున్నాయి. అనేక వార్డుల్లో తాగునీటి సమస్యల నెలకొన్నది. విలీన గ్రామాలు, శివారు పల్లెల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. మున్సిపాలిటీల్లో పాలన గాడి తప్పింది. మౌలిక సదుపాయాలను కల్పించడంలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైంది. మరోపక్క పట్టణాలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడుతున్నా, పట్టణ ప్రణాళికశాఖ అడ్డుకోలేకపోతున్నది. పట్టణంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనా, పనులు ప్రారంభంకాక పోవటంతో అభివృద్ధికి నోచుకోవడంలేదు. మరోపక్క పారిశుద్ధ్య నిర్వహణ పనులు సక్రమంగా చేపట్టడం లేదు. ఇన్ని సమస్యలు, సవాళ్ల మధ్య కొత్త పాలకవర్గం బోధన్ మున్సిపాలిటీలో పాలనా పగ్గాలు చేపట్టింది. వీధి కుక్కల బెడద గ్రామాలు మొదలు, పట్టణ్నాల వరకు ఉంది. కోతుల సమస్య అత్యంత దారుణంగా ఉంది. వీటి నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. లేకుంటే ఇదో పెద్ద సమస్యలగా పరిణమించడం ఖాయం. దోమలు విజృంభిస్తున్నాయి. దీనికితోడు అంటువ్యాధుల బెడద ఉంది. మిషన్ భగీరథ పేరుతో ఊదరగొట్టినా పాత మంచినీటి పథకాలకే కొత్తగా పేరు పెట్టారు. ఎక్కడా సక్రమంగా మంచినీటి వ్యవస్థ లేకుండా పోయింది. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో పలు పట్టణాల్లో కొత్తగా వెలసిన శివారు కాలనీలకు తాగునీరు అందడంలేదు. తరచుగా తాగునీటి పైప్‌లైన్లు పగిలిపోతున్నాయి. తాగునీటి లీకేజీలను అరికట్టడం మున్సిపాలిటీలకి సమస్యగా మారింది. ఈ దశలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం 'అమృత్ 2.0' పథకం కింద పనులు చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఈ

పనులు నత్తనడకన జరుగుతున్నాయి. వచ్చే వేసవినాటికి తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు పూర్తిచేయాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గంపై ఉంది. పెద్ద గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చారు. పలు శివారు గ్రామాలను కలిపేసారు. మున్సిపాలిటీలో పదేండ్ల క్రితం చుట్టుపక్కల ఉన్న గ్రామాలు విలీనమయ్యాయి. అక్కడి ప్రజలపై పన్నుల భారం పెరిగిందే తప్ప, అందుకు తగిన అభివృద్ధి పనులు చేపట్టడంలేదు. ముఖ్యంగా పట్టణ శివారుల్లోని కాలనీలు కనీసం రోడ్లు, డ్రైనేజీలకు నోచుకోవడం లేదు. శ్మశాన వాటికల సమస్య తీవ్రంగా ఉంది. పట్టణాల్లో కొన్నిచోట్ల దాతల సహకారంతో పునర్నిర్మించినా వందలవేల సంఖ్యలో శ్మశాన వాటికలు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇకపోతే ఇంటింటికీ చెత్త సేకరణ రోజు విడిచి రోజు జరుగు తున్నప్పటికీ, ఈ సేకరణ సక్రమంగా జరగడంలేదు. పారిశుధ్య కార్మికుల కొరత, సరిపడా చెత్త వాహనాలు లేకపోవడం ఇందుకు కారణం. పెద్ద రోడ్లను శుభ్రపరిచే స్వీపింగ్ మెషిన్లను రంగంలోకి దింపాల్సి ఉంది. ఓపెన్ డ్రెయినేజీల కారణంగా అనేక పట్టణాల్లోని వార్డుల్లో దుర్గంధం వ్యాపిస్తున్నది. నీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా లేదు. మిషన్ భగీరథ పైప్‌లైన్లు సరైన నిర్వహణలేక తరచూ లీకేజీలు అవుతున్నాయి. వార్డుల్లో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నా పట్టించుకునే నాథుడేలేడు. దోమల బెడద తీవ్రంగా ఉంది. ఫాగింగ్ జాడనే లేదు. ఈ సమస్యలన్నీ ఇప్పటికిప్పుడు వచ్చినవి కావు. ఏళ్లుగా రాజ్యమేలుతున్నాయి. సరైన పద్దతిలో పరిష్కారం చేయలేదు. వీటిని పరిశీలించి పరిష్కరించడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి మేలైన పాలనకు బాటలు వేయాలి.

## 22న శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 20: మండలంలోని రామన్నపేట పంచాయతీ బాపయ్య నగర్ నందలి ప్రధాన రహదారిలో నూతనంగా నిర్మించినబడిన శ్రీ అభయాంజనేయ స్వామివారి దేవస్థానంలో ఈనెల 22న శ్రీ అభయాంజనేయ స్వామివారి శిలా విగ్రహ ప్రతిష్ఠామహోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో శుక్రవారం కార్యక్రమాల కరపత్రాన్ని కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ పంచమి ఆదివారం ఉదయం 10.18 ని.లకు నూతనంగా నిర్మించబడిన దేవాలయము నందు అభయాంజనేయ స్వామివారి శిలా విగ్రహ ప్రతిష్ఠ జరుగునని, మధ్యాహ్నం 12.00 గం. లకు అన్న సంతర్పణ ఏర్పాటు చేయడం జరిగిందని, కావున ఈ ప్రతిష్టా మహోత్సవానికి యావన్మంది భక్తులు విచ్చేసి స్వామివారి కృపకటాక్షములు పొందగలరని తెలిపారు. కార్యక్రమంలో తిరుమలశెట్టి కోటేశ్వరరావు, అమిరిశెట్టి వెంకటేశ్వర్లు, పోలకం చంద్రశేఖర్, శ్రీను, శివాజీ, మల్లిఖార్జున, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ నిర్వహణ



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 20: చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం మండలంలోని కొత్తపేటలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి ఫోర్ సిబ్బంది, నాయకులు ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఇంటి నిర్మాణాల కోసం, ఇంటి స్థలాల కోసం 24, పింఛన్లు 21, పలు సమస్యలపై 4 మొత్తం 49 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, పట్టణ అధ్యక్షులు సురేష్, పాపాయపాలెం గ్రామ పార్టీ నాయకులు పులి వెంకటనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ పింజల శైలజ, కారంపూడి పద్మిని, స్వాతి, నాగలక్ష్మి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆలోచనలకు, భావాలకు మొదటి వేదిక మాతృభాషే

### ప్రకాశం జిల్లా నరసం అధ్యక్షురాలు పరాంకుశం కృష్ణవేణి



రాయల్ జర్నలిజం (ఒంగోలు), ఫిబ్రవరి 20:మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఒంగోలు మండలం కరవది గ్రామంలోని పిఆర్ఆర్ జడ్పి హైస్కూల్లో బాలబాలికలకు శుక్రవారం పద్యపఠనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా నరసం అధ్యక్షురాలు పరాంకుశం కృష్ణవేణి మాట్లాడుతూమన ఆలోచనలకు, భావాలకు మొదటి వేదిక మాతృభాషేనని వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాదిగా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు మూలాధారం మాతృభాషేనని తెలియజేశారు. ప్రపంచీకరణ యుగంలో ఇతర భాషలు నేర్చుకోవడం అవసరమే. కానీ మన మాతృభాషను మరచిపోకూడదు, ఇతర భాషలను గౌరవించడమే కాక, మన భాషను ప్రేమించి పరిరక్షించాలి. ప్రతి ఇంటిలో, ప్రతి పాఠశాలలో మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలియజేశారు. తెలుగు భాషాభివృద్ధికి నరసం తమవంతు కృషి చేస్తుందని తెలియజేశారు. నరసం ప్రధాన కార్యదర్శి రామచంద్రుని లక్ష్మి మాట్లాడుతూ మాతృభాష మన హృదయ స్పందన లాంటిదని దాన్ని ప్రేమించడం, పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ పి.వి.ఎన్ రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో 7443 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉంది



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 20 బాపట్ల జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి 7443 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటు లో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రబీ సీజను కు సంబంధించి 7443 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రబీ సీజన్ కు సంబంధించి శుక్రవారం నుండి రాబోయే 21 రోజులకుగాను 7443 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో 1345 మెట్రిక్ టన్నులు, రైతు సేవ కేంద్రాలలో 705 మెట్రిక్ టన్నులు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలలో 136 మెట్రిక్ టన్నులు ప్రైవేట్ రిటైల్ వ్యాపారుల దగ్గర 2300 మెట్రిక్ టన్నులు మార్క్ ఫెడ్ గోదాములలో 2947 మెట్రిక్ టన్నులు టోకు వ్యాపారుల దగ్గర 184 మెట్రిక్ టన్నులు కంపెనీ గోదాములలో 129 మెట్రిక్ టన్నుల యూరియా మరియు ఎరువులు రైతాంగానికి అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రూ. 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266.50.యూరియా ను ధరకు మించి విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడుతుందని కలెక్టర్ అప్రకటనలో తెలిపారు.

## గుడ్లూరులో జేసీ పర్యటన



రాయల్ జర్నలిజం ( గుడ్లూరు) ఫిబ్రవరి 20 :
జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి శుక్రవారం గుడ్లూరు మండలంలో పర్యటించారు. చేగూరు గ్రామంలో రామదూత ఆశ్రమానికి భూ బదలాయింపు ( అలీనేషన్ ) కోసం క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించారు. మార్కెట్ ధర చెల్లిస్తామంటూ ఈ గ్రామంలో 4.93 ఎకరాల భూమి కోసం ఆశ్రమ నిర్వాహకులు ప్రభుత్వాన్ని సంప్రదించారు. ఈ నేపథ్యంలో సర్వే నంబర్ 879-2 లోని భూమిని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వెంట కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, స్థానిక రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు పొట్టి శ్రీరాములు డిగ్రీ కాలేజీ యాజమాన్యం సంయుక్తం గా నిర్వహించిన జాబ్ మేళా.

రాయల్ జర్నలిజం (దర్శి) ఫిబ్రవరి 20 :
దర్శి పట్టణం, శ్రీ పొట్టి శ్రీరాములు డిగ్రీ కాలేజీ యాజమాన్యం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొని నిరుద్యోగ యువతని ఉద్దేశించి ప్రశాంగించారు. వారితోపాటు పొట్టి శ్రీరాములు డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.పెద్దిరాజు , ప్రకాశం జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి జె. రవికుమార్ తదితరులు ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ , ఐటి, విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం ఎంత కష్టపడుతున్నారో మనం చూస్తున్నాం అదే స్ఫూర్తితో నేను దర్శి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్నాను. ఎన్నికలకు



ముందు కూటమి ప్రభుత్వం 20లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చామో... ఇచ్చిన హామిని నెరవేర్చుటకోసం ఈరోజు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా పొట్టి శ్రీరాములు డిగ్రీ కాలేజీ లో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేయటం జరిగినది. దర్శి నియోజకవర్గం లో ఇప్పటి వరకు 4 జాబ్ మేళాలు నిర్వహించటం జరిగినది అని ణతీ. గొట్టిపాటి లక్ష్మీ తెలియజేశారు. దర్శి పట్టణం, శ్రీ పొట్టి శ్రీరాములు డిగ్రీ కాలేజీ లో జరిగిన ఈ ఉద్యోగ మేళాకు నిరుద్యోగ యువత నుండి భారీ స్పందన వచ్చింది.దర్శి నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాలనుండి భారీగా హాజరైన నిరుద్యోగ యువత ఈ సందర్భంగా జాబ్ మేళాకు ముఖ్య అతిధి గా విచ్చేసిన ణతీ. గొట్టిపాటి లక్ష్మీ గారిని పొట్టి శ్రీరాములు డిగ్రీ కాలేజీ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి. పిచ్చయ్య, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్న తదితరులు ఉన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

# అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి



తాడేపల్లిగూడెం ఫిబ్రవరి 20 : అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని ఈఎస్ఐ, పిఎఫ్ గ్రాడ్యుటి, పెన్షన్, సౌకర్యాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సిఐటియు జిల్లా అధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు పండ్ల మార్కెట్ జట్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) 33 వ వార్షికోత్సవం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో జవ్వాది శ్రీను అధ్యక్షతన జరిగింది. ప్రజానాట్యమండలి కళాకారులు పోతు శ్రీను గీతాలాపన చేయగా యూనియన్ సీనియర్ నాయకులు కుపర్తి సత్యనారాయణ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. జయప్రదం చేయండి పండ్ల మార్కెట్ వర్కర్స్ యూనియన్ వార్షికోత్సవాన్ని, వర్థిల్లాలి కార్మికుల ఐక్యత, రద్దు చేయాలి లేబర్ కోడ్లు ను,అమలు చేయాలి కార్మిక చట్టాలను, వ్యతిరేకించండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి, జిందాబాద్ సిఐటియు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 2025 వ సంవత్సరం కార్యకలాపాల రిపోర్టు ను కార్యదర్శి కాయల దుర్గాప్రసాద్ ప్రవేశపెట్టగా యూనియన్ సభ్యులు కార్యదర్శిని వేదికను ఆమోదించారు. ఈ వార్షికోత్సవాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు హాజరై మాట్లాడుతూ పండ్ల మార్కెట్ జట్టు వర్కర్స్ యూనియన్ కార్మికులు సంవత్సర కాలంలో చేసిన కార్యక్రమాలను సమీక్ష చేసుకొని యజమానులకు కార్మికులకు మధ్య వచ్చిన సమస్యలను సమీక్ష చేసుకొని రానున్న కాలానికి నూతన కమిటీని ఎన్నుకోవడం కోసం వార్షికోత్సవాలు జరుగుతాయని తెలిపారు. హమాలీ కార్మికులు పరిస్థితులు రోజురోజుకీ దిగజారిపోతున్నాయని, పనులు తగ్గిపోతున్నాయని, ప్రభుత్వ విధానాలు కారణంగా పెద్దపెద్ద మార్టులు, సంస్థలు, షాపులు వచ్చాక వ్యాపారాలు వేరే ప్రాంతాలకు తరలిపోవడం జరుగుతుందని తెలిపారు. హోల్ సేల్ వ్యాపారాలు లేకపోవడం వలన హమాలీ కార్మికులు నష్టపోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదాయాలు రోజురోజుకు పడిపోతున్నాయని ప్రభుత్వ విధానాలు వలన అధిక ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అందుకు అనుగుణంగా ఆదాయం లేక ఇబ్బందులకు కార్మికుల గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పిల్లల చదువులు,ఆరోగ్య సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఎద్దేవా చేశారు. వైద్యం,విద్య కార్మికులకు అందుబాటులో లేకుండా పోయిందని,హమాలీ కార్మికులను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.పాలకవర్గాలు వైఖరి మొండిగా ఉందని,బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను తీసేసి కార్మికులను యజమానులకు కట్టు బానిసలు లాగా చేసే విధానాన్ని తీసుకువచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటితరంగ కార్మికులకు,జట్టు, హమాలీ కళాసి జట్లకు సమగ్ర చట్టం చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్,గ్రాడ్యుటి, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో చేసిన పోరాటాలు, కార్యక్రమాలు, యజమానులకు కార్మికులకు వచ్చిన సమస్యలను సమీక్ష చేసుకొని రానున్న కాలానికి చేయాల్సిన పోరాటాలు కార్యక్రమాలను రూపొందించుకుంటారని తెలిపారు. హమాలీరంగ కార్మికులకు సమగ్రం చట్టం లేదని ప్రభుత్వాలు మారుతున్న పాలకుల మారుతున్న కార్మికులకు ఎటువంటి చట్టాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కార్మికులను పట్టించుకునే విధానం లేదని వాపోయారు. కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో అసంఘటిత రంగ కార్మికులకు పేదలకు వ్యవసాయ కార్మికులకు రైతులకు ఎటువంటి కేటాయింపులు చేయలేదని వాపోయారు. కేంద్ర రాష్ట్ర బడ్జెట్లు సంపన్నులకు వరాలు పేదలు, కార్మికులకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 44 కార్మిక చట్టాలను మార్చేసి నాలుగు కోడ్లుగా తయారుచేసి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే విధానాలు తీసుకువచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు పట్టణ కన్వీనర్ జవ్వాది శ్రీను మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో ఉన్న అన్ని యూనియన్లు సాంప్రదాయ బద్ధంగా ప్రతి సంవత్సరం వార్షికోత్సవాలు జరుపుకొని నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. సంవత్సరం కాలంలో చేసిన కార్యక్రమాలు ఉద్యమాలు సమీక్ష చేసుకొని రానున్న సంవత్సర కాలానికి దిశా,నిర్దేశం చేసుకుంటామని తెలిపారు. దేశవ్యాప్తంగా 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం, సంక్షేమం లేదని వాపోయారు. జట్టు పని చేసి 50 సంవత్సరాలు దాటిన వారికి మోకాలు లో జిగురు అరిగిపోయి నడుం నొప్పులు వచ్చే పరిస్థితి ఉందని తెలిపారు. దేశానికి సంపద సృష్టికర్తలు జట్టు కార్మికులు అని,అటువంటి వారిని ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్,గ్రాడ్యుటి, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని తొమ్మిది మందితో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ప్రెసిడెంట్ గా జవ్వా శ్రీను, వైస్ ప్రెసిడెంట్ గా తట్టాగొట్టి పెద్దిరాజు, సెక్రెటరీ గా కాయల దుర్గాప్రసాద్, జాయింట్ సెక్రెటరీ గా నక్కా సత్తిబాబు, కోశాధికారిగా పుట్టా యేసు, కమాండర్ గా మద్దూరి ఆనంద్ కమిటీ సభ్యులు సారిక శ్రీను, సుంకర శ్రీను, సువ్వాడ రాంపండు మరియు రెండవ కమాండర్ గా సిరపరపు సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ వార్షికోత్సవానికి సిఐటియు జిల్లా కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిర్ల పుల్లారెడ్డి, సిఐటియు పట్టణ కో కన్వీనర్ అల్లు సుబ్బారావు, సత్తి కోదండరామిరెడ్డి, చిటికెన రాము, నరమాల కృష్ణ,దేశంశెట్టి సతీష్,పబ్బాని సురేష్ కుమార్,కవురెడ్డి శ్రీనివాస్ మరియు పండ్ల మార్కెట్ వర్కర్స్ యూనియన్ జట్టు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలపై సత్వర పరిష్కారం

## గ్రీవెన్స్ డే లో 97 అర్జీలను స్వీకరించిన పొలిట్ బ్యూరో సభ్యురాలు సీతారామలక్ష్మి



భీమవరం ఫిబ్రవరి 20 : ప్రజల అర్జీలను వినతి పత్రాలు పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి తెలిపారు. శుక్రవారం భీమవరం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో ప్రజల నుంచి 97 అర్జీలను సీతారామలక్ష్మి స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నమని భీమవరం నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి మాట్లాడుతూ ఈరోజు వచ్చిన అర్జీలలో ఎక్కువ శాతం పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల గురించి వచ్చాయని ప్రతి ఒక్క అర్జీని పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎ.ఏం.సి చైర్ పర్సన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలను అర్జీలను ఈ వేదిక ద్వారా తెలియజేసి లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పులూరి చంద్రశేఖర్, ఎండి షబీనా, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ ఉపాధ్యక్షురాలు సయ్యద్ నసీమా బేగం టీడీపి పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, భీమవరం మండల టిడిపి అధ్యక్షుడు కొయ్యలగడ్డ గణపతి తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు గొలగాని రమేష్, ఉపాధ్యక్షుడు చెరుకు తిరుపతిరావు, క్లస్టర్ ఇంచార్జ్ కౌరు పృథ్వీశంకర్, పట్టణ కార్యదర్శి గంధం రాధా టిడిపి నాయకులు యలమంచిలి శ్రీనివాస్ మరపట్ల శ్యాంబాబు ఎండి ఫిరోజ్ గుల్లంకి శ్రీలక్ష్మి నక్క గోవింద్ బొక్క శ్రీనివాస్ జవ్వాది త్రిమూర్తులు తమ్మినిడి నాగేశ్వరరావు జల్లా బుజ్జి గ్రామ వార్డు అధ్యక్ష కార్యదర్శులు బూత్ ఇన్చార్జులు నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కార్పోరేట్ లు బడా పెట్టుబడిదారులపై సంపద పన్ను విధించాలని అలా పోగుపడిన సంపద శ్రమజీవులు,పేదలు, సామాన్యులకు పునః పంపిణి చేయడం ద్వారా ...**

# సామాజిక, ఆర్థిక అసమానతల తొలగింపుకు ప్రభుత్వాలు పూనుకోవాలి



తణుకు, ఫిబ్రవరి 20 : దేశంలో 75 శాతం సంపద కేవలం 10 శాతం మంది కుబేరుల దగ్గరే పోగుపడడం కారణంగా సమాజంలో అంతరాలు పెరిగి సామాజిక న్యాయం కొరవడుతుందని సామాజిక ఉద్యమనేత, ప్రజారిపబ్లిక్ కన్వీనర్ డివీవీయస్ వర్మ అన్నారు. సీపీఐ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం తణుకు ఎన్టీఆర్ పార్క్ వద్ద నున్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈసందర్భంగా జరిగిన సభలో వర్మ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో అసమానతలు తొలగించి సామాజిక న్యాయం సాధించుకోవడానికి కార్పోరేట్ శక్తులపై,బడాపెట్టుబడి దారులపై సంపద పన్ను విధించాలన్నారు.అలా వచ్చిన సొమ్ముతో జాతీయ సంక్షేమ నిధి ఏర్పాటు చేసి సంపద సృష్టి కర్తలైన శ్రమజీవులకు, పేదలకు, సామాన్యులకు వివిధ పద్ధతుల్లో పునః పంపిణి చేయాలన్నారు.దేశంలో 80 కోట్ల మందికి రేషన్ ఇస్తున్నారన్నారు.పేదరికం కారణంగా జబ్బుల బారినపడి చిన్న వయసులోనే ప్రతీఏటా వేలాదిమంది పౌష్టికాహార లోపంతో చనిపోతున్నారన్నారు.రేషన్ తో పాటు, పప్పు దినుసులు, నిత్యావసరాలు ఇవ్వాలన్నారు. పేరుకుపోతున్న అంతరాలు తొలగించడానికి ప్రజలను చైతన్యపరచి సామాజిక ఉద్యమాలకు పూనుకోవాలన్నారు.సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ కుల, మత, లింగ వివక్షత రూపు మాపడంలో చిత్తశుద్ధి లేకపోవడం కారణంగానే అణగారిన వర్గాలు,మహిళల పట్ల దాడులు, అత్యాచారాలు అధికమవుతున్నాయన్నారు. రాజ్యాంగం చూపిన సమన్యాయం పక్కన పెట్టి స్వార్థ రాజకీయాలతో మతం, కులం పేరుతో విద్వేషాలు పెంచుతున్నారన్నారు.వివక్ష, సామాజిక ఆర్థిక అసమానతలు అంతానికి బలమైన సామాజికోద్యమాలు నిర్మించాలన్నారు.సామాజిక ఉద్యమ నేత యస్. మనోరమ మాట్లాడుతూ భారత రాజ్యాంగ లక్ష్య సాధన సామాజిక న్యాయమన్నారు. అయితే రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్ళయిన బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేరకపోవడం అన్యాయమన్నారు. సామాజిక న్యాయం అణగారిన వర్గాల నినాదం కావాలనన్నారు.సామాజికోద్యమంలో ఐదు దశాబ్ధాలకు పైగా నిర్విరామంగా కృషి చేస్తున్న డివీవీయస్ వర్మ, మనోరమ దంపతులను ఘనంగా సత్కరించారు.సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈసభలో సీపీఐ తణుకు ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి, సామాజిక న్యాయ పోరాట సమితి అధ్యక్షుడు పేరూరి మురళీ కుమార్, ఏఐటీయూసీ,సీపీఐ నాయకులు గుబ్బల వెంకటేశ్వరరావు, పుట్టా అమ్మిరాజు,బండి సత్యనారాయణ,పెండ్యాల దత్తాత్రేయ ప్రసాద్,డివిఎన్ హనుమంతరావు,పతి రాజశేఖర్,మందుల ముత్తయ్య,కొంబత్తుల రవికుమార్,బొద్దాని మురళీకృష్ణ, బొద్దాని కృష్ణ కిషోర్, సారిపల్లి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# దాతలను ప్రోత్సహించే గౌరవించుకోవాలి



భీమవరం ఫిబ్రవరి 20 : వన్ టౌన్ లోని డాక్టర్ బి వి రాజు వీరమ్మ పార్కు సమీపంలోని డాక్టర్ వైయస్సార్ ప్రథమ శ్రేణి గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తిగ నాగరాజు బుధవారం విజిట్ చేశారు. గ్రంథాలయాలోని మౌలిక సదుపాయాలను, పోటీ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలకు అవసరమైన వస్తు సామాగ్రి గాని, సదుపాయాలు గాని కల్పించే దాతలను ప్రోత్సహించే గౌరవించుకోవాలని, చదువరులను గ్రంథాలయ సిబ్బంది పనితీరుపై వివరాలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వా. వెంకటేశ్వరరావు, సంఘ సేవకులు అల్లు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు మాగాపు ప్రసాద్, వానపల్లి సూర్యప్రకాశరావు, దారపురెడ్డి త్రివిక్రమ్, భీమవరం కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు ఖ కరుణాకర రావు, సయ్యద్ కాజా మొహిద్దీన్, సుంకర రవి, కలిగొట్ల గోపాల శర్మ, ఉండవల్లి శ్రీను,కేబుల్ ఆలీషా, జీ.వి. ఐ.టి. అప్పారావు, మాగాపు భగత్ సింగ్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు..



# పురపాలకు సంఘ విభాగాల అధిపతులు మరియు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం



భీమవరం ఫిబ్రవరి 20 : ఈ రోజు భీమవరం పురపాలక సంఘ కార్యాలయం నందు శ్రీయుత రీజనల్ డైరెక్టర్ కమ్ రాజమహేంద్రవరం వారు పురపాలకు సంఘ విభాగాల అధిపతులు మరియు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశం నందు ఆస్తిపన్ను వసూలు మరియు నీటి పన్ను వసూలు పట్టణంలోని అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ మరియు పట్టణ పరిధిలోని షాపుల నుండి వసూలు చేసే ఐడ వా ట్రేడు లైసెన్స్ ఫీజు వసూళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించి పురపాలక సంఘ పరిధిలో





ఇంకను విధించవలసిన ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు మరియు కుళాయి పన్నుల పై సర్వే నిర్వహించి తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించియున్నారు. పన్నేతర వసూళ్లను సకాలంలో వసూలు చేసి పురపాలక సంఘం ఆదాయం పెంచుటకు పలు ఆదేశాలు జారీ చేసి ఉన్నారు మరియు పురపాలక సంఘ పరిధిలో పారిశుధ్య పురోగతిపై సమీక్ష నిర్వహించి పట్టణంలో తడి పొడి వ్యర్థాలను వేరువేరుగా సేకరించి వాటిని 100% ప్రాసెస్ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేసి ఉన్నారు మరియు ప్రజల నుండి వచ్చేౕా+=ూ మరియు పురమిత్ర ఫిర్యాదులను సకాలంలో సరైన పద్ధతులు పరిష్కరించవలసిందిగా సిబ్బంది అందరికీ ఆదేశాలు జారీ చేసి ఉన్నారు ఈ సమీక్ష సమావేశంలో కమిషనర్ కె. రామచంద్ర రెడ్డి గారు, అసిస్టెంట్ కమిషనర్ ాూ. రాంబాబు మరియు మున్సిపల్ ఇంజనీరు అసిస్టెంట్ సిటీ ప్లానర్ మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. ఇంజినీరింగ్ కాలేజీకి వైఎస్సార్ పేరు తొలగింపు

అమరావతి : గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ఏఎన్‌యూ)లోని ఇంజినీరింగ్ కాలేజీకి సంబంధించి వీసీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇంజినీరింగ్ కాలేజీకి ఉన్న మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరు తొలగించారు. ఇంజనీరింగ్ కాలేజీకి ఉన్న వైఎస్ పేరును తొలగించాలని టీఎన్ఎస్ఎఫ్ నేతలు అధికారుల్ని కోరారు.. వినతిపత్రం అందజేశారు. వారి విజ్ఞప్తితో వైఎస్ పేరును అధికారులు తొలగించారు.. అక్కడ ఉన్న పేరును క్రేన్ సాయంతో తీసివేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాల పేరును మార్చేశారు. ప్రస్తుతం ఇంజినీరింగ్ కాలేజీకి ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును అధికారులు తొలగించారు. ఇంజినీరింగ్ కాలేజీకి వైఎస్సార్ పేరును తొలగించాలని టీడీపీ అనుబంధ విద్యార్థి సంఘమైన టీఎన్ఎస్ఎఫ్ సభ్యులు ఇంఛార్జ్ వీసీ ప్రొఫెసర్ గంగాధర్‌కు



వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి పెద్దల మెప్పు కోసం వైఎస్సార్ పేరును ఇంజినీరింగ్ కాలేజీకి పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా తాము పత ఆ పేరును తొలగించాలని అధికారుల్ని కోరామన్నారు. కానీ ఏడాదిన్నరగా ఆ పేరును తొలగింపుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. అందుకే మరోసారి వినతిపత్రం అందించామన్నారు.టీఎన్ఎస్ఎఫ్ వినతి పత్రం సమర్పించడంతో.. దీన్ని పరిశీలించిన నాగార్జున యూనివర్శిటీ ఇంఛార్జ్ వీసీ ప్రొఫెసర్ గంగాధర్.. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలగా కొనసాగుతున్న పేరును తొలగిస్తూ ఆదేశాలిచ్చారు. గురువారం నాడు క్రేన్‌ను పిలిపించి ఇంజినీరింగ్ కాలేజీపై ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును తొలగించారు. అంతేకాదు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల తర్వాత నాగార్జున యూనివర్శిటీలో ఏర్పాటు చేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కూడా తొలగించిన సంగతి తెలిసిందే. తాజాగా ఇంజినీరింగ్ కాలేజి పేరును తొలగించారు.ఇంజినీరింగ్ కాలేజీకి వైఎస్సార్ పేరును తొలగించడంపై వైఎస్సార్‌సీపీ విద్యార్థ విభాగం నేతలు మండిపడ్డారు. ఇంజినీరింగ్ కాలేజీకి వైఎస్సార్ పేరును తొలగించడం సరికాదన్నారు. 2009లో ఇంజినీరింగ్ కాలేజీకి వైఎస్సార్ పేరును పెట్టాలని అప్పటి పాలకమండలి, అకడమిక్ సెనేట్ నిర్ణయించి ఆమోదం తెలిపిందన్నారు మాజీ వీసీ పి రాజశేఖర్ అన్నారు. ఇప్పుడు ఆ పేరును తొలగించడం సరికాదన్నారు. గతంలో ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పేరుతో ఉంది. గత ప్రభుత్వ హయాంలో పేరును మార్చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీగా మార్చిన సంగతి తెలిసిందే. మొత్తం మీద ఏఎన్‌యూ ఇంజినీరింగ్ కాలేజీకి వైఎస్సార్ పేరును తొలగిండచం చర్చనీయాంశంగా మారింది.

## టీడీపీ సీనియర్ నేత కుమారుడు మృతి.. రూ.2.25 కోట్లు చెల్లించాలని కోర్టు ఆదేశం



అమరావతి : కర్నూలుకు చెందిన టీడీపీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి కుమారుడు రాజవర్ధన్ రెడ్డికి పరిహారంపై కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. 2022లో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజవర్ధన్ రెడ్డి ప్రాణాలు కోల్పోయాడు. అయితే ఆయన కుటుంబం తరఫున లాయర్ కోర్టును ఆశ్రయించగా.. రూ. 2.25 కోట్లు చెల్లించాలని ఇన్సూరెన్స్ కంపెనీని న్యాయమూర్తి ఆదేశించారు. అసలు ఏం జరిగిందంటే.కర్నూలు జిల్లాకు చెందిన టీడీపీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి కుమారుడు, మాజీ ఎంపీపీ రాజవర్ధన్‌రెడ్డి కుటుంబానికి కోర్టులో ఊరట దక్కింది. రూ. 2.25 కోట్లు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. రాజవర్ధన్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో చనిపోయిన తర్వాత.. కుటుంబ సభ్యుల తరఫున లాయర్ కోర్టును ఆశ్రయించారు. ఆ కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే విచారణ జరిపిన కోర్టు.. మృతుడు రాజవర్ధన్ రెడ్డి కుటుంబానికి రూ. 2,25,90,800 నష్ట పరిహారాన్ని చెల్లించాలని ఆదేశించింది. అది కూడా పిటిషన్ వేసిన తేదీ నుంచి 7.5 శాతం వడ్డీతో కలిపి ఇవ్వాలని ఇన్సూరెన్స్ సంస్థను ఏడో అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీరాజ్యం ఆదేశించారు.విష్ణువర్ధన్ రెడ్డి కుమారుడు రాజవర్ధన్ రెడ్డి 2022 ఏప్రిల్ 20న హైదరాబాద్ నుంచి కర్నూలు కారులో వస్తున్నాడు. అయితే తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాలపాడు కారుకు ప్రమాదం జరిగింది.. ఈ ప్రమాదంలో రాజవర్ధన్ రెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించారు.. అయితే ఈలోపే రాజవర్ధన్ రెడ్డి ప్రాణాలు కోల్పోయారు. ఆయన ప్రయాణిస్తున్న కారు టైర్లు పేలిపోవడంతో ప్రమాదం జరిగింది. దీంతో రాజవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు కోర్టును ఆశ్రయించారు.. విచారణ జరిపి నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. విష్ణువర్ధన్ రెడ్డి కుమారుడు రాజవర్ధన్ రెడ్డి కర్నూలు ఎంపీపీగా పనిచేశారు.రాజవర్ధన్ రెడ్డి తండ్రి విష్ణువర్ధన్ రెడ్డి ప్రస్తుతం ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార బ్యాంకు (కేడీసీసీబీ) ఛైర్మన్‌గా ఉన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి కర్నూలు జిల్లా, కోడుమూరు నియోజకవర్గంలో సీనియర్ నేతగా ఉన్నారు. అందుకే ఆయనకు జిల్లాలో టీడీపీ అభివృద్ధికి, ఎన్నికల్లో అభ్యర్థులను గెలుపు కోసం పనిచేశారు. ఈ మేరకు విష్ణువర్ధన్ రెడ్డికి నామినేటెడ్ పదవుల ఎంపికలో ప్రాధాన్యం ఇచ్చారు.విష్ణు వర్ధన్‌రెడ్డి టీడీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీ బలోపేతం కోసం పనిచేశారు. ఆయన ఉమ్మడి రాష్ట్రంలో అలంపూరు ఎమ్మెల్యేగా పోటీ చేశారు.. అలాగే ఎంపీపీగా కూడా పనిచేశారు. రాష్ట్ర విభజన తర్వాత కోడుమూరు నియోజకవర్గ ఇంఛార్జ్‌గా పార్టీని బలోపేతం చేశారు. అలాగే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నా సరే ఆయన పంచాయతీ ఎన్నికలు, ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల్ని గెలిపించుకున్నారు. విష్ణువర్ధన్ రెడ్డి సూచన మేరకు 2024 ఎన్నికల్లో కోడుమూరు ఎమ్మెల్యే టికెట్ సన్నిహితుడైన బొగ్గుల దస్తగిరికి ఇచ్చారు. అంతేకాదు ఎంపీ టికెట్‌ను విష్ణువర్ధన్ రెడ్డి సూచనతో బస్తిపాటి నాగరాజుకు ఇచ్చారు. ఈ ఇద్దరు ఎన్నికల్లో ఘన విజయం సాధించారు.

## అమీర్‌పేట మైత్రివనంలో అగ్ని ప్రమాదం.. ట్రాఫిక్ సీఐ చొరవతో విద్యార్థులంతా సేఫ్..

హైదరాబాద్: అమీర్‌పేటలోని మైత్రివనం ఏరియాలో అగ్నిప్రమాదం సంభవించింది. దట్టమైన పొగ కమ్ముకోవడంతో.. బయపడిన విద్యార్థులు మెట్లమార్గంలో నుంచి రావడానికి ధైర్యం చేయలేదు. దీంతో వెనుకనున్న బాల్కనీలోకి రాగా.. నిచ్చెనల ద్వారా వారిని బయటకు తీసుకొచ్చారు. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చిందని అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు తెలిపారు.హైదరాబాద్: అమీర్‌పేటలోని మైత్రివనం ఏరియాలో శుక్రవారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. మైత్రివనం భవనం పక్కనే ఉన్న నీలగిరి బ్లాక్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. చెక్కలకు నిప్పు అంటుకోవడంతో మంటలు, పొగలు వ్యాపించాయి. దీంతో కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లకు చెందిన విద్యార్థులు చిక్కుకుపోయారు. మెట్ల మార్గంలో దట్టమైన పొగ అలుముకోవడం.. వారు కిందకు దిగడానికి వీలులేకుండా పోయింది. బాల్కనీలోకి వెళ్లిన విద్యార్థులు కిందకు దూకడానికి ప్రయత్నించారు. అయితే వెంటనే అక్కడికి చేరుకున ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ సీఐ సంజీవ్ వారితో మాట్లాడి ధైర్యం చెప్పారు. సమీపంలో ఉన్న షాపులో నుంచి నిచ్చెన తీసుకొచ్చారు. హోంగార్డ్స్, ప్రజల సాయంతో 80 మంది వరకు విద్యార్థులను సురక్షితంగా కిందకు దించారు.అగ్నిప్రమాదం ఘటపై జూబ్లీహిల్స్ డీసీపీ రమణారెడ్డి మీడియాతో మాట్లాడారు. తమకు సమాచారం అందిన వెంటనే అందర్నీ అలర్ట్ చేశామని ఆయన తెలిపారు. ఇన్‌స్టిట్యూట్‌లోని 200 మంది విద్యార్థులను సురక్షితంగా బయటకు పంపించామని పోలీసు అధికారి చెప్పారు. ఈ భవనంలో 6-7 అంతస్థులు ఉండగా.. 2, 3 అంతస్థుల్లో పొగ తీవ్రత ఎక్కువగా ఉందన్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్ని ప్రమాదం సంభవించిందన్న ఆయన.. విద్యార్థులందర్నీ సురక్షితంగా బయటకు పంపించామని తెలిపారు. మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయన్నారు.ఉదయాన్నే అగ్ని ప్రమాదం సంభవించడంతో కింది ఫ్లోర్‌లో ఉన్న షాపులను అప్పటికీ తెరవలేదు. దీంతో ఈ షాపుల్లోనూ పరిస్థితి ఎలా ఉందనే విషయాన్ని అధికారులు పరిశీలించనున్నారు.

## కర్ణాటకలో ఎస్టీలు, ఏపీలో బీసీలు.. అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే ఆసక్తికర వ్యాఖ్యలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వాల్మీకి, బోయలను ఎస్టీగా గుర్తించాలని అసెంబ్లీలో రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రస్తావించారు. కర్ణాటక రాష్ట్రంలో వాల్మీకి, బోయాలను ఎస్టీలుగా గుర్తించినట్లే, ఏపీలో కూడా వారికి అదే హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ నిర్ణయం ద్వారా సామాజిక న్యాయం సాధ్యమవడంతో పాటు, విద్య, ఉపాధి రంగాల్లో ఈ వర్గాల అభివృద్ధికి మరింత అవకాశాలు కలుగుతాయి అన్నారు.కర్ణాటకలో ఎస్టీలు.. ఏపీలో బీసీలుగానా అంటూ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రశ్నించారు. రాష్ట్రంలో వాల్మీకిలను ఎస్టీల్లో చేర్చాలని కోరారు. 2014-19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం వాల్మీకి బోయల్ని ఎస్టీల్లో చేర్చే అంశంపై కేంద్రానికి సిఫార్సు చేసిందని గుర్తు చేశారు. ఈ విషయంలో రాష్ట్రం నుంచి కేంద్రం ఆరు అంశాల్లో వివరణ కోరిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రత్యేకంగా ఒక కమిషన్‌ను కూడా నియమించారన్నారు.గత ప్రభుత్వం వాల్మీకి బోయల్ని ఎస్టీల్లో చేర్చే అంశం రాయలసీమకే పరిమితం చేయాలని కోరిందన్నారు కాలవ శ్రీనివాసులు. అయితే కేంద్రం ఆ ప్రతిపాదనను కూడా తిరస్కరించిందని చెప్పుకొచ్చారు. వాల్మీకి బోయల్ని ఎస్టీల్లో చేర్చాలని.. ఎన్ని కమిషన్లు సిఫారసు చేసినా, ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా అడ్డంకులు ఎదురవుతున్నాయన్నారు. ఈ ప్రతిపాదనల్ని కేంద్రంలోని నేషనల్ సెన్సస్ కమిషన్ తిరస్కరిస్తోందన్నారు కాలువ శ్రీనివాసలు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటైన తర్వాత.. కొందరు వాల్మీకి బోయలు కర్ణాటకలోకి.. మరికొందరు వాల్మీకి బోయలు ఏపీలోకి వచ్చారన్నారు. తమ బంధువులు బళ్లారిలో ఎస్టీల్లో ఉంటే.. ఏపీలో తాము మాత్రం బీసీ-ఏలుగా మిగిలిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారంపై తాను ఎంపీగా ఉన్న సమయంలో ప్రయత్నాలు చేశానన్నారు. తాను ఢిల్లీలో కేంద్ర న్యాయశాఖ మంత్రిని కలిసి పరిస్థితిని వివరించానన్నారు. కానీ ఈసారి మాత్రం గట్టిగానే ప్రయత్నాలు చేయాలని..



అప్పుడు సమస్య పరిష్కారం అవుతుందన్నారు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు స్పందించారు. ఏపీ ప్రభుత్వం కూడా ఈ అంశంపై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ల జారీలో ఇబ్బందిపడుతున్నారని తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ. నెలల తరబడి స్లాట్ బుకింగ్ కోసం ఎదురుచూడాల్సి వస్తోంది అన్నారు. ఒకవేళ కొంతమందికి స్లాట్ దొరికినా సరే.. వారు కిలోమీటర్ల కొద్ది ప్రయాణం చేయాల్సి వస్తోందన్నారు. రీఅసెస్‌మెంట్ ఇబ్బందిగా మారిందని.. సదరం సర్టిఫికెట్లకు సంబంధించి ప్రత్యేక సిబ్బందిని నియమించాలని కోరారు. రీఅసెస్‌మెంట్ మొబైల్ యాప్ ద్వారా చేయాలి అన్నారు.:

## తిరుమలలో వీఐపీలకు ఆ టికెట్లు కుదింపు.. సామాన్య భక్తుల కోసం టీటీడీ కీలక నిర్ణయం



అమరావతి : తిరుమల శ్రీవారి ఆలయంలో దర్శనం తర్వాత ప్రముఖులకు వేదాశీర్వచనాన్ని అందిస్తారు. అయితే టీటీడీ కొంతమందికి దర్శనంతో పాటూ వేదాశీర్వచనం టికెట్లు కూడా కేటాయిస్తారు. అయితే టీటీడీ ఈ కోటాను తగ్గించాలని నిర్ణయించిందట. తిరుమల శ్రీవారి ఆలయంలో ఇతర భక్తులకు ఇబ్బందులు ఎదురుకావడంతో టీటీడీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ టికెట్లను పూర్తిగా నియంత్రించాలని టీటీడీ నిర్ణయం తీసుకుందట.తిరుమల శ్రీవారి ఆలయంలో వేదాశీర్వచనానికి సంబంధించి టీటీడీ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే ప్రముఖులకు ఆలయంలో వేదాశీర్వచనం టికెట్ల కోటాను కుదించిందట. టీటీడీ ఈవో కార్యాలయంలో.. వీఐపీ బ్రేక్ దర్శనం పొందే ప్రముఖులకు దర్శనంతో పాటుగా వేదాశీర్వచనం టికెట్లు కూడా కేటాయిస్తారు. టీటీడీ ఈ టికెట్లను విచక్షణ కోటా కింద జారీ చేసేలా అవకాశం ఇచ్చింది. ఈ టికెట్లు పొందిన వారు తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తర్వాత ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆలయంలో వేదపండితులు వేదాశీర్వచనం అందిస్తారు. టీటీడీ అధికారులు శేషవస్త్రం కప్పి స్వామివారి తీర్థప్రసాదాలు కూడా అందజేస్తారు.కొద్దిరోజులుగా ఈ వేదాశీర్వచనం టికెట్లను సిఫార్సులపై జారీ చేస్తున్నారట.. అయితే ఈ కోటా పెరగడంతో తిరుమల శ్రీవారి ఆలయంలో హడావిడిగా ఉంటుందట. ఈ ప్రభావం శ్రీవారి దర్శనం కోసం వచ్చే మిగిలిన భక్తులకు ఇబ్బందిగా మారిందట. అందుకే టీటీడీ అధికారులు ఈ విషయాన్ని గమనించి.. స్వయంగా వచ్చే ప్రముఖులకు మాత్రమే వేదాశీర్వచనం టికెట్లు జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇకపై సిఫార్సులపై వేదాశీర్వచనం టికెట్లను జారీ చేయకుండా.. పూర్తిగా నియత్రించాలని టీటీడీ నిర్ణయించినట్లు సమాచారం. వేదాశీర్వచనం అందించిన వారికి నాణ్యమైన శేషవస్త్రాలు వినియోగించేలా కూడా చర్యలు తీసుకుంటున్నారట. టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి త్వరలోనే నూతన శేషవస్త్రాలను భక్తులకు అందించనున్నారు.అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండల సమీపంలోని తరిగొండ శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 24 నుండి మార్చి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు, బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం ఏర్పాట్లను వేగవంతం చేయాలని టిటిడి జెఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులను పరిశీలించి, అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జెఈవో అధికారులతో కలిసి శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయం ముందు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంటశాల, ముడి సరుకులు నిల్వ ఉంచే షెడ్లను పరిశీలించి, సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా భక్తులకు అన్నప్రదాలు పంపిణీ చేసేందుకు వీలుగా టేబులు, కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయంలోను, యాగశాలలో మరమత్తు పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. టిటిడి స్థానిక ఆలయాల్లో ఏ విధంగా అయితే శ్రీవారి సేవకుల సేవలు వినియోగించుకుంటున్నారో అదేవిధంగా ఒంటిమిట్ట కోదండరామస్వామివారి ఆలయంలో వినియోగించుకోవాలని సూచించారు. ఆలయ ప్రాంగణం సమీపంలో ఫోటో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాల వేదికను పరిశీలించారు.అనంతరం కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. భక్తులకు తలంబ్రాలు, అన్నప్రసాదాలు అందించే 17 కౌంటర్లు, ప్రవేశ, నిష్క్రమణ గేట్లను పరిశీలించారు. కల్యాణ వేదిక ప్రాంగణంలోని వసతి సముదాయం వద్ద ఉన్న జల ప్రసాదమును వినియోగంలోకి తీసుకురావాలన్నారు. కల్యాణ వేదికకు నలువైపులా పచ్చదనానికి ప్రాముఖ్యత ఇచ్చేలా తీర్చిదిద్దాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు రోడ్డు ఇరువైపుల మొక్కలు పెంచాలని సూచించారు. కళ్యాణ వేదిక వద్ద విఐపిలు బస చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలన్నారు. కల్యాణ వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసే తాత్కాలిక వంటశాల స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.భక్తులకు సౌకర్యవంతంగా క్యూలైన్లు, వసతి షెల్టర్లు, సూచిక బోర్డులు, తాగునీటి సౌకర్యం, తదితర ఇంజనీరింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు జేఈవో. రథం తిరిగే వీధులను, ముఖ్యంగా మాడ వీధుల్లో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా కటౌట్లు, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు ఏర్పాటు చేయాలి అన్నారు.బ్రహ్మోత్సవాల విజయవంతానికి అన్ని విభాగాల సిబ్బందిని డిప్యూటేషన్ పై నియమించాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాం కలుగకుండా ప్రథమ చికిత్స కేంద్రాలు, నిపుణులైన వైద్య సిబ్బంది, మందులు, అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా నిరంతరాయంగా శ్రీరామనామం ప్రసారం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలకు ముందు 10 రోజులపాటు ప్రచార రథాల ద్వారా పరిసర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, బ్రహ్మోత్సవాల కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు.స్వామివారి కల్యాణానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అన్నప్రసాదాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం కలిగించడానికి విరివిగా మజ్జిగ, తాగునీరు పంపిణీ చేయడానికి అవసరమైన కౌంటర్లు సిద్ధం చేసుకోవాలన్నారు. టీటీడీ విజిలెన్స్ అధికారులు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుని భద్రత, పార్కింగ్ ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల వాహన సేవలను భక్తులు వీక్షించేందుకు వీలుగా ఎల్.ఈ.డి స్క్రీన్ లు ఏర్పాటు చేయాలని, హిందూధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనము ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల వాహన సేవల ముందు హిందూ ధర్మ ప్రచార పరిషత్ భజన బృందాలచే ఆకట్టుకునేలా ప్రదర్శనలు ఉండాలని, అలాగే కల్యాణోత్సవం రోజున చక్కటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఒంటిమిట్ట ఆలయ పునఃనిర్మాణానికి కృషి చేసిన శ్రీ వావికొలను సుబ్బారావు రచించిన కీర్తనలను ముద్రించి, పుస్తకాలను భక్తులకు పంపిణీ చేయాలన్నారు. టీటీడీ ప్రజా సంబంధాల విభాగం ఆధ్వర్యంలో సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు

# వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యకేసు.. సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు



అమరావతి :సుప్రీం కోర్టులో ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యకేసుపై విచారణ జరిగింది. ఈ హత్యకేసులో పోలీసుల తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీతో పోలీసులు కుమ్మక్కయ్యారంటూ వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది. అలాగే ఈ హత్యకేసు విచారణను నవంబర్ లోగా పూర్తి చేయాలని ఆదేశించింది. ఈ కేసు విచారణపై పర్యవేక్షణ కోసం న్యాయాధికారిని నియమించాలని కూడా ఆదేశించింది.వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు దర్యాప్తును పర్యవేక్షించాలని ఏపీ హైకోర్ట్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. సుబ్రహ్మణ్యం కేసు దర్యాప్తు పర్యవేక్షణ కోసం సీనియర్ న్యాయాధికారిని నియమించాలని ఏపీ హైకోర్టును ఆదేశించింది. డ్రైవర్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అనంతబాబు సాక్షులను బెదిరించడం, ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తే.. బెయిల్ రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ధర్మాసనం హెచ్చరించింది. అలాగే ఈ కేసు విచారణలో పోలీసుల తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.ఒకవేళ పోలీసుల వల్ల కాకపోతే చెప్పాలని.. సీబీఐకి కేసు విచారణను అప్పగిస్తామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వీలైనంత త్వరగా కేసు దర్యాప్తు పూర్తి చేయాలని ఏపీ పోలీసుల్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. నవంబర్ 18 లోపు కేసులో ట్రయల్ పూర్తి చేయాలని ట్రయల్ కోర్టుకు ఆదేశించింది. ఆనాడు ఎమ్మెల్సీ అనంతబాబుతో పోలీసులు కుమ్మకయ్యారని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. డిఫాల్ట్ బెయిల్ వచ్చేలోగా ఛార్జిషీట్ దాఖలు చేశారని వ్యాఖ్యానించింది.సుప్రీం కోర్టుడ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో వేగంగా ట్రయల్ పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీ హైకోర్ట్‌కు పలు మార్గదర్శకాలు జారీ చేసింది. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ విచారణను సీనియర్ న్యాయాధికారికి అప్పగించాలి. అభియోగాల రూపకల్పనకు సంబంధించిన అంశాన్ని ఏప్రిల్ 18, 2026 లోపు నిర్ణయించాలి. అభియోగాల నమోదు తర్వాత, సాక్ష్యాల పరిశీలనను ముగించాలి. ఏదైనా తదుపరి దర్యాప్తు అవసరమైతే మార్చి 31లోపు పూర్తి చేయాలి. పూర్తి విచారణ నవంబర్ 2026 లోపు ముగియాలి. ఈ ఆదేశాల అమలుకు సీనియర్ న్యాయాధికారి పర్యవేక్షణలో విచారణ చేయాలి. ప్రస్తుత ప్రక్రియలను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టడానికి ట్రయల్ కోర్టు న్యాయమూర్తిని ఇతర విషయాల నుండి విముక్తి కల్పించాలి. విచారణను నిలిపివేయడానికి ఎటువంటి ఆదేశాలు జారీ చేయకూడదు అని సుప్రీం కోర్టు సూచించింది. మొత్తం మీద సుప్రీం కోర్టు ఆదేశాలతో ఈ కేసు విచారణ వేగవంతంకానుంది.

# వైఎస్ జగన్‌తో సీనియర్ నటుడు బ్రహ్మానందం..



అమరావతి :మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, సీనియర్ నటుడు బ్రహ్మానందలు కలిశారు. విజయవాడ ఎయిర్‌పోర్టులో ఎదురుపడిన సమయంలో ఈ సన్నివేశం కనిపించింది. వైఎస్ జగన్ బ్రహ్మానందాన్ని ఆత్మీయంగా పలకరించారు. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వైఎస్ జగన్ బెంగళూరు వెళ్లేందుకు ఎయిర్‌పోర్టుకు వచ్చిన సమయంలో జరిగింది. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో ఈ ఫోటోను వైరల్ చేస్తున్నారు.విజయవాడ గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో ఆసక్తికర సన్నివేశం కనిపించింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ , టాలీవుడ్ హాస్య నటులు, పద్మశ్రీ బ్రహ్మానందం కలిశారు. ఎయిర్‌పోర్టులో ఇద్దరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. వైఎస్ జగన్ బెంగళూరుకు వెళ్లేందుకు విజయవాడ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చారు. అదే సమయంలో బ్రహ్మానందం కూడా విమానాశ్రయంలో ఉన్నారు.. ఇద్దరు ఎదురుపడిన సమయంలో ఒకర్ని ఒకరు పలకరించుకున్నారు. బ్రహ్మానందాన్ని వైఎస్ జగన్ ఆత్మీయంగా పలకరించారు. ఆ తర్వాత వైఎస్ జగన్ బెంగళూరుకు బయల్దేరి వెళ్లిపోయారు. వైఎస్ జగన్, బ్రహ్మానందం ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఈ ఫోటోను వైరల్ చేస్తున్నారు.బ్రహ్మానందం గతంలో వైఎస్ జగన్‌పై ప్రశంసలు కురిపించారు. జగన్ 18 నెలల పాటూ పాదయాత్ర చేసి ప్రజల్లోకి వెళ్లి అధికారంలోకి వచ్చారన్నారు. ఎన్ని బాధలు, అవమానాలు ఎదురైనా సరే అలా ముందుకు సాగారన్నారు. అంతేకాదు బ్రహ్మి రాజకీయాల్లోకి వస్తారంటూ కొంతకాలం క్రితం ప్రచారం జరిగింది. తనకు రాజకీయ నేపథ్యం లేదని.. తాను రాజకీయాల్లోకి వెళ్లాలనుకునేవాడిని కాదన్నారు. సినిమా ఇండస్ట్రీకే తన జీవితం పూర్తిగా అంకితమన్నారు. తన పదవికి రిటైర్మెంట్ ఉండచ్చేమోనని.. కానీ తన పెదవికి మాత్రం రిటైర్మెంట్ లేదన్నారు. అలా తాను అందర్ని నవ్విస్తూనే ఉంటానన్నారు.తాను రాజకీయాల్లో వెంకయ్యనాయుడు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుంటానని.. కష్టపడితే విజయం దక్కుతుందనడానికి వెంకయ్య నాయుడు జీవితమే నిదర్శనం అన్నారు. తనకు ఆయన నుండి స్ఫూర్తి లభించింది అన్నారు బ్రహ్మానందం. తాను పేద కుటుంబం నుంచి వచ్చి అధ్యాపకుడిగా జీవితాన్ని ప్రారంభించానన్నారు బ్రహ్మానందం. ఆ తర్వాత నటనపై ఆసక్తితో సినిమా రంగంలోకి వచ్చానన్నారు. 1200పైగా సినిమాలు చేశానని.. ప్రేక్షకులు, ఆ దేవుడి ఆశీర్వాదంతో సాధ్యమైందన్నారు. తనను కమెడియన్‌గా మాత్రమే కాకుండా.. మీమ్స్ బాయ్‌గా మార్చారని.. ఏ రూపంలోనైనా పదిమందిని నవ్విస్తే చాలన్నారు. బ్రహ్మానందం కొంతకాలంగా సినిమాల్లో కనిపించలేదు.. బాగా తగ్గించారు. ఇటీవల కాలంలో మళ్లీ సినిమాల్లో కనిపిస్తున్నారు.. మళ్లీ యాక్టివ్ అయ్యారు. ఆయనకు కేంద్రం పద్మశ్రీ అవార్డును అందజేసిన సంగతి తెలిసిందే.

# టీవీ సౌండ్ తగ్గించమన్నందుకు భర్తను చంపేసిన భార్య.. ఈమె పాత స్టోరీ తెలిసి మైండ్ బ్లాంక్!

గుంటూరు : జిల్లా మంగళగిరిలో దారుణం జరిగింది. భర్తను భార్య కత్తితో పొడిచి దారుణంగా హత్య చేసింది. టీవీ సౌండ్ తగ్గించమని చెప్పినందుకు భార్య భర్తను చంపేసింది. వీరిద్దరు 8 నెలల క్రితం ప్రేమ పెళ్లి చేసుకున్నారు.. ఇంతలోనే ఈ ఘటన జరిగింది. అయితే ఈ మహిళకు గతంలోనే వివాహమైంది.. ఆమె గురించి కీలక విషయాలు తెలిశాయి.టీవీ సౌండ్ తగ్గించే విషయంలో మొదలైన చిన్న గొడవ హత్యకు దారి తీసింది. భార్య భర్తను దారుణంగా కత్తితో పొడిచి హత్య చేసిన ఘటన గుంటూరు జిల్లాలో కలకలం రేపింది. పోలీసులు, స్థానికులు ప్రాథమికంగా చెబుతున్న వివరాల ప్రకారం.. మంగళగిరి మండలం పెదవడ్లపూడికి చెందిన షేక్ అహ్మద్ ఏసీ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. క్రాంతి అనే యువతికి అహ్మద్ 8 నెలల క్రితం ప్రేమ పెళ్లి చేసుకున్నాడు. ఈ జంట కొంతకాలంగా మంగళగిరి టిడ్కో ఇళ్లలో బీ-16 బ్లాకులో నివాసం ఉంటున్నారు. అహ్మద్ రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్నాడు.. గురువారం ఇంటికి వచ్చాడు. అయితే ఆ సమయంలో భార్య క్రాంతి సౌండ్ పెంచి టీవీ చూస్తోంది.ఇంట్లో టీవీ సౌండ్ ఎక్కువగా ఉండటంతో అహ్మద్.. తగ్గించమని అహ్మద్ భార్య క్రాంతికి సూచించాడు. ఈ విషయంలో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగిది. ఇంతలో అహ్మద్ భార్యపై చేయిచేసుకున్నాడు. ఇద్దరి మధ్య వివాదం ముదిరింది.. ఆ కోపంలో క్రాంతి అక్కడే ఉన్న ఉల్లిపాయలు కోసే కత్తి తీసుకుని భర్త అహ్మద్‌ను పొడిచింది. అయితే కొందరు స్థానికులు గమనించి అహ్మద్‌ను వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా.. అహ్మద్ అప్పటికే చనిపోయాడు. మృతుడి తల్లి మహబీ పోలీసులకు ఫిర్యాదు చేడయంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అహ్మద్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఏసీ మెకానిక్‌గా పనిచేస్తున్న అహ్మద్‌కు ఏడాదిన్నర క్రితం క్రాంతితో పరిచయం ఏర్పడినట్లు



తెలుస్తోంది.. ఆమెకు గతంలోనే వివాహమైందట.. ఆమె భర్త జైలులో ఉన్నాడట. అహ్మద్‌తో పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది. 8 నెలల క్రితం అహ్మద్, క్రాంతిలు పెళ్లు చేసుకుని మంగళగిరి టిడ్కో ఇళ్లలో బీ-16 బ్లాకులో ఉంటున్నారు. ఇంతలో టీవీ సౌండ్ విషయంలో మొదలైన గొడవలో అహ్మద్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇన్‌స్టా రీల్ ఆమెకు మరణ శాసనం రాసింది.. వనస్థలిపురం గర్భిణి హత్య కేసులో విస్తుపోయే నిజాలు




హైదరాబాద్ : వనస్థలిపురంలో బుధవారం చోటుచేసుకున్న గర్భిణి హత్య. కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మాజీ భర్త చేతిలో ఆమె దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. అయితే, గృహహింస కేసు పెట్టి తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టిందని భావించిన అతడు... అత్యంత కిరాతకంగా తన మాజీ భార్య ప్రాణాలు తీశాడు. అంతేకాదు, కోర్టులో కేసు నడుస్తుండగానే ఆమె రెండో పెళ్లి చేసుకోవడంతో ఆవేశంతో ఊగిపోయి ఆమె కోసం కొన్ని రోజులుగా వెతికి వెంటాడు.మీరు సోషల్ మీడియాలో సరదా కోసం పెట్టే ఒక్క ఫోటో లేదా ఒక రీల్ మనిషి ప్రాణాలనే తీస్తుందని ఎప్పుడైనా ఊహించారా? హైదరాబాద్ వనస్థలిపురంలో బుధవారం జరిగిన గర్భిణి హత్యోదంతంలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. గృహహింస చట్టం కింద కేసు పెట్టి తన కుటుంబాన్ని రోడ్డుకీడ్చిందని భావించిన మహేశ్... సునీతను హత్య చేయడానికి వెయిట్ చేసిన విధానం వింటే మీ వెన్నులో వణుకు పుట్టడం ఖాయం. కెనడా నుంచి కక్షతో వచ్చి, సునీత చేసిన ఇంస్టాగ్రామ్ రీల్ ఆధారంగా తన లొకేషన్ కనిపెట్టి.. తన మాజీ భార్యను కరెంటు రంపంతో ముక్కలు చేయాలనుకున్నాడు. తర్వాత అరెస్ట్ అయ్యాడు.. కానీ.. పోలీసులు అతని బ్యాగ్ చెక్ చేసినప్పుడు బయటపడ్డ వస్తువులు చూసి షాక్ అయ్యారు!నిందితుడు దేవరకొండ మహేష్‌ది పెద్దపల్లి జిల్లా.2019-22 వరకు ఆస్ట్రేలియాలో ఉద్యోగం చేసి, కెనడా వెళ్లాడు...

ఇమహారాష్ట్రలోని చంద్రపురి జిల్లా బల్లార్పూర్ మండలం తిలక్‌వాడ్‌కి చెందిన సునీతతో పదేళ్ల క్రితమే ప్రేమాయణం మొదలైంది. 2014లో మహేశ్ సొంతూరు, సునీత అమ్మమ్మ గ్రామం ఒక్కటే కావటంతో ఇద్దరి మధ్య పరిచయం..ప్రేమగా మారింది2022 ఏప్రిల్‌లో పెళ్లి చేసుకున్నారు. సునీతకు వీసా రాకపోవడంతో మహేశ్ ఒక్కడే కెనడా వెళ్లాడు. అక్కడికెళ్లాక ఫోన్‌కాల్స్‌కు స్పందించకపోవడంతో భార్యపై అనుమానం పెంచుకున్నాడు. ఈ కారణంగా గొడవలు జరుగుతున్న సమయంలోనే సునీత 2023 అక్టోబరులో కెనడా వెళ్లింది. గొడవలు మరింత పెరగడంతో కొన్ని నెలలకే స్వదేశానికి తిరిగొచ్చిన సునీత... మహారాష్ట్రలోని బల్లార్పూర్ ఠాణాలో భర్తపై గృహహింస కేసు పెట్టింది. మహేశ్ తో పాటు, అతని తల్లిదండ్రులపైన కేసు పెట్టింది.ఆ తర్వాత మహేశ్ తల్లి మరణించింది.. ఆలోపే పోలీసుల నుంచి, లుక్‌ఔట్ నోటీసులు.. ఆ కారణంగా మహేశ్ వీసా రిజెక్ట్ అయ్యింది.. ఆ తర్వాత ఆమె మహేశ్ కి దూరంగా మరో వ్యక్తితో ఉంటుందని తెలుసుకున్నాడు. చట్టాల్లో మహిళలకు ఉన్న అడ్వాంటేజీలను క్యాష్ చేసుకుని.. తప్పుడు కేసులు పెట్టి మగాడి జీవితాన్ని నాశనం చేసిందని భావించాడు. ఆమెపై కక్ష పెంచుకున్నాడు. ఇలాంటి ఆడది బతక్కూడదని.. చంపేయాలని డిసైడ్ అయ్యాడు.కానీ.. సునీత ఎక్కడుందో తెలియక తన అడ్రెస్ కోసం వెతుకుతున్న మహేష్‌కు ఆమె ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ లో ఒక క్లూ దొరికింది. ఆమె రీల్‌లో ఉన్న ఒక గుడి ఫోటో ఆధారంగా అది వనస్థలిపురంలోని గుడి అని కనిపెట్టాడు మహేశ్. వనస్థలిపురంలో గాలించి చివరకు ఆమె ఉంటున్న అపార్ట్‌మెంట్‌ను పట్టేశాడు. సునీత అప్పటికే వేరే పెళ్లి చేసుకుని గర్భిణిగా ఉంది. అది చూసి మరింత రగిలిపోయిన మహేష్.. పక్కా ప్లాన్‌తో రంగంలోకి దిగాడు.అతను కేవలం కత్తితో రాలేదు.. తన బ్యాగులో ముందుగానే ఆన్ లైన్ లో ఆర్డర్ పెట్టుకున్న కత్తి, విద్యుత్ రంపాలు , పెట్రోలు డబ్బా తెచ్చుకున్నాడు. ఒకవేళ సునీత తలుపులు వేసుకుంటే రంపంతో కోసైనా లోపలికి వెళ్లాలని, ఎవరైనా అడ్డు వస్తే పెట్రోల్‌తో తగలబెట్టాలని ప్లాన్ చేశాడు. బుధవారం మధ్యాహ్నం ఇంట్లోకి చొరబడి ఆ గర్భిణిని అత్యంత దారుణంగా నరికి చంపేశాడు. ప్రస్తుతం మహేశ్ పోలీసుల అదుపులో ఉన్నాడు.ఏదేమైనా ఒకప్పుడు మహిళలకు సంబంధించిన కఠిన చట్టాలు లేనప్పుడు మహిళలు వేధింపులకు గురయ్యారు అన్న చర్చ ప్రధానంగా జరిగింది. కఠిన చట్టాలను తీసుకువచ్చిన తర్వాత స్వేచ్ఛగా పెడుతున్న కేసులు.. పురుషుల భవిష్యత్తు పైన కూడా ప్రభావం చూపిస్తున్న క్రమంలో పురుషులలో ఈ నేరపూరిత ఆలోచనలు వస్తున్నాయి అన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. రకరకాల కారణాల వల్ల జీవితం అగమ్య గోచరంగా మారిన మహేశ్ ఆవేశంలో తీసుకున్న నిర్ణయం వల్ల సునీత ప్రాణాలు తీశాడు.. కానీ.. జైలుపాలై తన జీవితాన్ని మరింత వెనక్కి నెట్టుకున్నాడని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

# విశాఖపట్నానికి దగ్గరలో మరో ఎయిర్‌పోర్ట్.. ఆ రెండు జిల్లాల మధ్యలోనే ఫిక్స్!

అమరావతి : ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా ఎయిర్‌పోర్ట్‌లను ప్లాన్ చేసింది. ఇటీవల మొత్తం 9 విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు చేసింది. అయితే కాకినాడ జిల్లాలో కూడా ఎయిర్‌పోర్ట్ కోసం ప్రతిపాదించారు. అయితే ముందు తుని, అన్నవరం మధ్య నిర్మించేందుకు స్థలం కోసం చూశారు. అయితే అక్కడ భూ సేకరణకు ఇబ్బందులు ఎదురుకావడంతో మళ్లీ ఆ ప్రతిపాదనను పక్కన పెట్టారు. అయితే తాజాగా మరో ప్రతిపాదన తెరపైకి వచ్చిందట.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 9 కొత్త ఎయిర్‌పోర్టుల కోసం ప్రతిపాదనలు చేసింది. ఇప్పటికే కొన్ని విమానాశ్రయాలకు సంబంధించి భూసేకరణ, టెండర్లు ప్రక్రియ జరుగుతోంది.. కొన్నిటికి మాత్రం సర్వే జరుగుతోంది. ఏపీ ప్రభుత్వం కాకినాడ జిల్లాలో కొత్త ఎయిర్‌పోర్ట్‌ను ప్లాన్ చేసింది. ఈ ఎయిర్‌పోర్ట్ విశాఖపట్నం, రాజమహేంద్రవరం మధ్యలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. అయితే ఈ కొత్త ఎయిర్‌పోర్టుకు అనువైన స్థలంపై ఇంకా క్లారిటీకి రాలేదు. అనకాపల్లి జిల్లా-కాకినాడ జిల్లాల మధ్య ఎంపికపై సందిగ్ధత కొనసాగుతోంది.ఏపీ ప్రభుత్వం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టును కాకినాడ జిల్లాలోని అన్నవరం, తుని మధ్యలో నిర్మించాలని భావించింది. అయితే ఎయిర్‌పోర్ట్‌ను ప్రతిపాదించిన చోట భూములిచ్చేందుకు రైతులు ఒప్పుకోలేదు. అంతేకాదు ఆ ప్రాంతంలో సాంకేతికపరంగా సమస్యలు వచ్చాయి.. ఆ తర్వాత ప్లాన్ మార్చారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట, నక్కపల్లి మధ్య ఉన్న గోపాలపట్నం దగ్గర నిర్మిస్తే ఎలా ఉంటుంది అని ఆలోచన చేశారు. అయితే ఆ ప్రతిపాదనను కూడా పక్కన పెట్టారు. అయితే ఇటీవల కొత్త విమానాశ్రయాల ప్రతిపాదనల గురించి చర్చకు వచ్చిన సమయంలో.. తుని, అన్నవరం మధ్య కొత్త ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం డీపీఆర్ సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.కాకినాడ, ఉప్పాడ సమీపంలో పరిశ్రమలు రాబోతున్నాయి. అటు అనకాపల్లి జిల్లా నక్కపల్లికి పరిశ్రమలు (బల్క్‌డ్రగ్ పరిశ్రమ, ఆర్సెలార్ మిత్తల్, ఎన్‌టీపీసీ ప్లాంట్) వస్తున్నాయి. అందుకే కాకినాడ జిల్లాలోనే ఎయిర్‌పోర్ట్ నిర్మిస్తే మరింత



ఉపయోగంగా ఉంటుంది అంటున్నారు. పారిశ్రామికాభివృద్ధికి దోహదపడుతుందంటున్నారు. తునికి 100 కిలోమీటర్లదూరంలో అటు రాజమహేంద్రవరం, ఇటు విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లు కూడా ఉన్నాయి. అయితే తుని దగ్గర భూములు కొత్త విమానాశ్రయానికి అనుకూలంగా లేవని గతంలో ఆ ప్రతిపాదనను పక్కన పెట్టారు. ఇప్పుడు మళ్లీ పాయకరావుపేట సమీపంలో నిర్మించేందుకు ప్రతిపాదనల్ని పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది అంటున్నారు. మరి ప్రభుత్వం, అధికారులు ఈ కొత్త ఎయిర్‌పోర్టును ఎక్కడ ఏర్పాటు చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. అయితే విశాఖపట్నం, రాజమహేంద్రవరానికి మధ్యలోనే ఏర్పాటు చేస్తే ఉపయోగంగా ఉంటుందనే వాదనలు కూడా ఉన్నాయి.

# Green Leap: Biostimulants to redefine sustainable farming

As the world grapples with the dual challenges of climate volatility and soil degradation, India is quietly scripting a new chapter in agricultural transformation. At the heart of this transition are biostimulants — naturally derived agri-inputs that empower plants to thrive under stress, improve nutrient use efficiency, and enhance yields without resorting to synthetic chemicals or pest control agents.Biostimulants are sourced from seaweed extracts, humic and fulvic substances, amino acids, vitamins, and beneficial microbes, making them an essential component of both smallholder farms and export-driven plantations. Unlike conventional fertilisers or pesticides, biostimulants work by activating the plant's internal physiological functions, promoting resilience and performance in a climate-stressed environment. With rising acceptance in both organic and conventional systems, biostimulants are poised to redefine sustainable farming in India.The Indian biostimulant market is projected to reach USD 1.13 billion by 2032, growing at a CAGR of 15.64 per cent. This growth is driven by increasing demand for sustainable agricultural practices, Government support for eco-friendly inputs, and the need for climate-resilient crops. Biostimulants offer a promising solution to these challenges, enabling farmers to improve crop yields while reducing their environmental footprint.India's rich biodiversity, vast arable land, and cost-efficient R&D capabilities make it a natural leader in bioluminescent innovation and exports. Indian companies already supply biostimulants to over 45 countries, with growing traction across Europe, Latin America, and Africa-regions aligning their policies with regenerative agriculture and sustainability goals. Forward-thinking Indian manufacturers are securing international certifications, such as REACH, ISO, EU 2019/1009, and GMP, to meet global compliance benchmarks.India's Micro, Small, and Medium Enterprises (MSMEs) are at the forefront of the biostimulant surge, fostering localised innovations and last-mile delivery. However, many MSMEs face challenges such as high compliance costs, regulatory complexity, and limited access to testing infrastructure. To unlock the sector's full potential, stakeholders are advocating for a dedicated MSME-centric bio-input policy that includes:

Public-funded bioefficacy testing centers across Agro-climatic zones

Tiered licensing mechanisms for faster and more affordable approvals

Subsidised data generation schemes for regulatory and export compliance

Harmonised global standards to facilitate smoother trade accessThe Indian Council of Agricultural Research (ICAR) holds a transformative role in democratising biostimulant technology. ICAR can play a crucial part in developing Standard Operating Procedures (SOPs), validating crop-specific manufacturing protocols and bioefficacy benchmarks, and providing low-cost access to data and formulations for MSMEs. Such institutional support can reduce India's dependence on proprietary foreign technologies, encourage open innovation, and build science-backed scalability across domestic and international markets.To consolidate its position as a global biostimulant hub, India must now take bold policy steps. This includes:

Export subsidies under the Agri Export Policy

Eco-labelling and blockchain-based traceability frameworks


Public-private R&D partnerships tailored to regional crop needs

Bilateral trade agreements on sustainable input exchange

Already, Indian firms are exporting biostimulants to countries like Bangladesh, Vietnam, UAE, Egypt, Spain, and Kenya, with over 40 registered formulations and a growing global footprint. India's green leap is not just a possibility; it's a reality that's unfolding before our eyes. With biostimulants at the forefront of this transformation, India is poised to cre-


# A new chapter for forest rights implementation

The tribal communities must be involved in the initiatives concerning forests conservation and tribal welfare. Their absence in implementation of these schemes could harm forest health, environmental sustainability and impact ecological future of the whole country Ministry of Tribal Affairs (MoTA) admittedly administers the Forest Rights Act 2006 (FRA) legislated with the laudable objectives of recognition and vesting of Forest Rights in Forest Dwelling Scheduled Tribes (FDSTs) & Other Traditional Forest Dwellers (OTFDs) and their communities, their empowerment, and sustainable management and utilisation of forests and forest resources.While recognition of individual forest rights commonly called as grant of 'patta' became a priority item for obvious reasons, the CFR Guidelines (CFRG) for management of Community Forest Resources got issued in September 2023. An analysis of these guidelines along with the "Consolidated Guidelines for FRA related initiatives under Pradhan Mantri Janjatiya Unnat Gram Abhiyan (PM-JUGA)" also issued by MoTA in September 2024 reveals several key issues that suggest the need to rectify significant disconnects between the guidelines and the fundamental principles behind FRA.Notwithstanding some of the apparent legal and factual inaccuracies in the CFRG that create confusion and may allow incorrect implementation on the ground, the major ones are an incorrect mention of the section for recognition and vesting of forest rights, and the statement that land is "vested in a community" under FRA.This is contrary to the actual legal position that FRA vests 'forest rights' and does not grant ownership of the forest land. The CFRG also appears to expand the scope and authority of the Gram Sabha and other institutions beyond what is stipulated in the FRA. It declares "deemed replacement", by the Community Forest Resource Management Committees (CFRMCs) created by Gram Sabha, of all existing non-statutory forest management committees that are formed under various state Government's authorities for forest areas under forest department's occupation and management.Community Forest Resource Rights (CFRR) that include management are applicable only for a specific category of forest area, defined as a Community Forest Resource and further elaborated as "customary common forest land" within village's traditional and customary village boundary.The customary common land is, in fact, a unique entity. It is land under the collective occupation of a community. On such lands, rights are shared, with specific uses like grazing or gathering minor forest produce determined by community norms rather than individual claims. Further, the land is managed through traditional practices and rules, not formal laws, and its use and management are guided by the community's established traditions and needs. In consonance with these characteristics, FRA mandates that the forest area eligible for CFRR must be in the occupation of the claimant community before 13-12-2005 and also that the community must have been protecting and conserving the same for sustainable use.FRA, through its section 3(1)(i), intended to formalise the management of customary common forest lands and empower the concerned occupant community of FDSTs and/or OTFDs for the purpose. The guidelines, in contrast, authorise a Gram Sabha's committee i.e. CFMRC to manage CFRR and deprive, ironically, the eligible communities from CFRR as also from the potential empowerment under section 5 of the FRA. Some customary common forest lands that could fulfil the criteria of 'community forest resource' but have been left out could be shamlat forests in Himachal Pradesh, Van Panchayats in Uttarakhand, community-managed areas in the Northeast, and Gairans and Sacred Groves in forest lands. The current recognition of CFRR, in contrast to the above, is being done on forest lands in the possession and management of the Forest Department which are, in fact, ineligible for CFRR. This illegality, if allowed to continue, is not only going to breed a rift between people and the Government creating potentially a fertile ground for undesirable elements but also harm the sustainability of the forest resources in the long run.PM-JUGA FRA's strong focus on achieving "saturation" through digitalisation and potential area mapping prioritises quantity over quality. MoTA itself had used the plank of the need for considerable qualitative improvement in FRA's implementation nationwide to get a stay on the order for eviction of individuals with rejected claims in the Hon. Supreme Court WP No. 109/2008 (Wildlife First vs Union



of India and Ors.).Considering the currently prevalent implementation situation in various states and especially regarding that related to community forest resource rights, the proposed approach risks overlooking robust, on-ground verification and may legitimise past errors in legacy data without a clear mechanism for correction or auditing already granted titles.The guidelines apparently foster a parallel bureaucratic centralisation keeping the institution and domain knowledge of the forest department out of the scheme of things. The creation of FRA Cells and transfer of the role and responsibilities of drafting and implementing Community Forest Resource management plans (CFRMP) to "technical partners", with centralised financial approval from the Government of India level, sidelines even the authority of such FDST and OTFD communities that have traditionally been managing the customary common forest lands. Such attempts amount to serving the interest of outside groups to the disadvantage of actual beneficiaries and their empowerment.Funding priorities for CFRMP lean heavily toward development-focused activities and activities like constructing check dams and storage buildings, with a notable absence of specific, enforceable safeguards ensuring ecological improvement, monitoring, and impact assessment. The accountability framework is primarily centred on financial compliance and progress reports, not substantive ecological outcomes.The negative outcomes in some areas under CFRRs include overexploitation of resources, illegal fellings, frequent forest fires, and the emergence of middlemen in minor forest produce trade. Gadchiroli district, for example, has a huge area under CFRR, though recognised without fulfilment of the necessary statutory criteria for the same. It suffers today, however, with the highest occurrence of forest fires in the country as reported by the Forest Survey of India in its latest two consecutive State of Forest Reports. There is no system of data management in the zilla parishad office to assess, monitor and act on various parameters eg. exploitation of minor forest produce and specifically bamboo despite reported cases of its over-exploitation.Without proper oversight and a clear framework for sustainable management, the dual objective of the FRA of empowering the communities of FDST & OTFD and sustainability of forest resources cannot be met. The guidelines should be amended to correct inaccuracies and align the powers of the FDST and OTFD Communities vis a vis that of the Gram Sabha within the explicit provisions of the FRA for the honestly determined community forest resource areas. Further, rights' recognition needs to be balanced with long-term forest conservation and sustainability in the interest of genuine beneficiaries of FRA. Without these critical adjustments, there is a risk that the PM-JUGA initiatives also, despite their significant investment and noble intent, may inadvertently perpetuate the flaws of past FRA implementation, leading to the erosion of forest resources and a missed opportunity for true conservation aligned with tribal welfare.The mass scale recognition of CFRRs on inherently ineligible forest lands under Forest Department' occupation, governance, and management under working plans is breeding conflicts whose benefits are taken by undesirable elements. While streamlining of both the guidelines is a must to ensure sustainability through genuine, community-led, and ecologically sound interventions, the previously granted CFRRs also need to be revisited to ensure they are legally tenable; and the forests, our national wealth, do not suffer the impact of any overreach and contradictions.Avoiding associating Forestry sector in such initiatives will do little to serve the dual objectives of tribal welfare and forest conservation and would risk over-extraction and other practices that could harm forest health and sustainability impacting not just the local stakeholders but the ecological future of the whole country.







# అంతర్జాతీయ క్రికెట్‌కు స్టార్ క్రికెటర్ గుడ్‌బై!



టీ20 ప్రపంచ కప్ 2026లో గ్రూప్ దశ ముగియడంతో అనేక జట్ల ప్రయాణం ముగిసింది. ఈ క్రమంలో కెనడా క్రికెట్ చరిత్రలో మోస్ట్ సక్సెస్‌ఫుల్ క్రికెటర్, మాజీ కెప్టెన్ నవనీత్ ధలివాల్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. గురువారం చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ఆఫ్ఘనిస్థాన్ జట్టుతో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్ తర్వాత ఆయన తన 11 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు పలికాడు.37 ఏళ్ల నవనీత్ ధలివాల్ కెనడా తరఫున టీ20 అంతర్జాతీయ క్రికెట్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. తన కెరీర్లో 48 టీ20 మ్యాచ్‌ల్లో 1305 పరుగులు సాధించాడు. కేవలం బ్యాటర్‌గానే కాకుండా కెప్టెన్‌గా కూడా ఆయన జట్టును సమర్థవంతంగా నడిపించాడు. ఆయన నాయకత్వంలో కెనడా 29 టీ20ల్లో ఏకంగా 21 విజయాలను అందుకోవడం విశేషం.రిటైర్మెంట్ సందర్భంగా నవనీత్ ధలివాల్ తన కెరీర్‌లోని మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు. “2024 టీ20 ప్రపంచకప్‌కు తొలిసారి అర్హత సాధించడం, ఆ టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లోనే (అమెరికాపై) 61 పరుగులతో రాణించడం నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని గర్వకారణమైన క్షణాలు” అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత 2026 ప్రపంచకప్‌లో కూడా దక్షిణాఫ్రికాపై 64 పరుగులతో వీరోచిత ఇన్నింగ్స్ ఆడి అందరి దృష్టిని ఆకర్షించారు.నవనీత్ ధలివాల్ అసలు ఊరు పంజాబ్‌లోని మొహాలీ. అక్కడే క్రికెట్ ఓనమాలు నేర్చుకున్న నవనీత్ ధలివాల్.. ఆ తర్వాత కెనడాకు వెళ్లారు. రిటైర్మెంట్ సందర్భంగా ఆయన ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు. టీమిండియా స్టార్ ఆటగాడు శుభ్‌మన్ గిల్ చిన్న వయసులో ఉన్నప్పుడు.. గిల్ తండ్రి కోరిక మేరకు ధలివాల్ అతనికి బౌలింగ్ చేసి ప్రాక్టీస్ చేయించేవారట. ఆ రోజుల్లోనే గిల్ టెక్నిక్ చూసి తాను ఆశ్చర్యపోయానని ఆయన గుర్తు చేసుకున్నారు.క్రికెట్ మైదానం వీడినా, ఈ క్రీడతో తనకున్న బంధాన్ని నవనీత్ ధలివాల్ కొనసాగించనున్నాడు. కెనడాలో అట్టడుగు స్థాయిలో యువ క్రికెటర్లను తీర్చిదిద్దేందుకు కోచింగ్ వైపు వెళ్తానని ఆయన ప్రకటించాడు. 19 ఏళ్ల యువ ఆటగాడు యువరాజ్ సామ్రా వంటి వారు న్యూజిలాండ్‌పై సెంచరీ బాదడం చూస్తుంటే కెనడా క్రికెట్ భవిష్యత్తు ఉజ్వలంగా ఉందని తాను నమ్ముతున్నట్లు ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కెనడా క్రికెట్‌ను ప్రపంచ వేదికపై నిలబెట్టిన నవనీత్ ధలివాల్ రిటైర్మెంట్ ఆ జట్టుకు పెద్ద లోటే. మరి ఆయన కోచ్‌గా కెనడాకు ఎలాంటి నూతన తరాన్ని అందిస్తారో చూడాలి.

# ముకద్దర్ కా సికందర్: టీ20 వరల్డ్ కప్ లీగ్‌లో అసలు సిసలు హీరో

టీ20 వరల్డ్ కప్ లో జింబాబ్వే దూసుకెళ్తోంది. ఆస్ట్రేలియాను మట్టికరిపించిన తర్వాత శ్రీలంక పనిపట్టింది. సొంత గడ్డపై ఆ జట్టును ఉతికి ఆరేసింది. సంచలన విజయాన్ని అందుకుంది. గ్రూప్–బీలో భాగంగా గురువారం సాయంత్రం కొలంబోలో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో సమష్టిగా రాణించింది. 6 వికెట్ల తేడాతో శ్రీలంకను ఓడించింది. ఈ గెలుపుతో గ్రూప్ బీలో టాపర్‌గా నిలిచిందీ అండర్ డాగ్ టీమ్. ఆస్ట్రేలియాపై సాధించిన గెలుపు.. గాలివాటం కాదని నిరూపించుకుంది.తొలుత బ్యాటింగ్ కు దిగిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 178 పరుగులు చేసింది. ఓపెనర్ శ్రీలంక పాథుమ్ నిశ్వంక మరోసారి రెచ్చిపోయాడు. మెరుపువేగంతో హాఫ్ సెంచరీ చేశాడు. అతనికి పవన్ రత్నాయకే తోడయ్యాడు. 25 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సలతో 44 పరుగులతో సత్తా చాటాడు. జింబాబ్వే బౌలర్లలో ముజర్బాని, బ్రాడ్ ఇవాన్స్, గ్రేమ్ క్రీమర్ రెండు చొప్పున వికెట్లు పడగొట్టారు. ర్యాన్ బర్ల్ ఓ వికెట్ తీసుకున్నాడు.అనంతరం జింబాబ్వే 19.3 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ 48 బంతుల్లో 8 ఫోర్లతో 63 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు. కేప్టెన్‌గా సికందర్ రజా 26 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సలతో చెలరేగాడు. టడివనకే మారుమాణి– 34, ర్యాన్ బర్ల్ (12 బంతుల్లో 23) మెరుపు ఇన్నింగ్స్, అలాగే టోనీ మున్యోంగా చివర్లో వేగంగా ఆడారు. సూపర్ 8లో చేరిన శ్రీలంక బౌలర్లు నిరాశపరిచారు. దుషన్ హేమంత రెండు వికెట్లు తీయగా.. డాసన్ షనక, దునిత్ వెల్లాలగె చెరో వికెట్ పడగొట్టారు.ఆస్ట్రేలియాపై సాధించిన విజయం యాదృచ్ఛికం కాదని జింబాబ్వే మరోసారి నిరూపించింది. ఈ సంచలన విజయం తర్వాత, సోషల్ మీడియా జింబాబ్వే, ఆ జట్టు కేప్టెన్ సికందర్ రజా పేరు హోరెత్తిపోతోంది. జెయింట్ కిల్లర్ గా ప్రశంసలు అందుకుంటోంది. మీమ్స్, పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. జింబాబ్వే జట్టును ఇకపై అండర్ డాగ్ గా చూడకూడదని, సూపర్ 8 లో ఏ జట్టునైనా ఓడించే సత్తా దానికి ఉందని నెటిజన్లు హెచ్చరిస్తోన్నారు.ఈ టోర్నమెంట్ లీగ్ దశలో సికందర్ రజా హీరోగా నిలిచాడని, తన జట్టుకు అపూర్వ విజయాలను అందించాడని ప్రశంసిస్తోన్నారు. భారత్, జింబాబ్వే, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్– లీగ్స్ లో అజేయంగా ఉన్న ఈ జట్లన్నీ సూపర్ 8లో ఒకే గ్రూపులో ఉండటం అత్యంత ఆసక్తికరపోరుకు దారి తీసినట్టయింది. సూపర్ 8లో జింబాబ్వేకు పటిష్టమైన వెస్టిండీస్, భారత్, దక్షిణాఫ్రికా వంటి దిగ్గజాలతో తలపడనుంది. ఇది ప్రపంచ క్రికెట్‌లోని దిగ్గజాలను మరోసారి ఓడించే గొప్ప అవకాశాన్ని జింబాబ్వే అందుకున్నట్టయింది.

# ‘హే బల్వంత్’ మూవీ రివ్యూ

**నటీనటులు: సుహాస్– శివాని నాగారం– నరేష్– సుదర్శన్– హర్షవర్ధన్– అజయ్ ఘోష్– బాబూ మోహన్– అన్నపూర్ణ తదితరులు**
**సంగీతం: వివేక్ సాగర్**
**ఛాయాగ్రహణం: మహిరెడ్డి పండుగుల**
**నిర్మాత: నరేందర్ రెడ్డి**
**రచన–దర్శకత్వం: గోపి అచ్చర**




హీరోగా ‘కలర్ ఫొటో’ సహా కొన్ని మంచి సినిమాలతో మెప్పించిన యువ నటుడు సుహాస్.. మధ్యలో కొంచెం ట్రాక్ తప్పాడు. ఇప్పుడతను ‘హే బల్వంత్’ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కొత్త దర్శకుడు గోపి అచ్చర రూపొందించిన ఈ సినిమా ఇంట్రెస్టింగ్ ప్రోమోలతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి.

**కథ:** కృష్ణ (సుహాస్) చదువు పూర్తి చేసుకుని తన తండ్రి బల్వంత్ (నరేష్) వ్యాపారాన్ని టేకప్ చేయాలని చూస్తున్న కుర్రాడు. ఐతే తండ్రి చేసే వ్యాపారమేంటో అతడికి తెలియకుండానే.. దాని మీద చాలా అంచనాలు పెట్టుకుని ఉంటాడు. బిజినెస్ మీద కృష్ణకు ఉన్న ఆసక్తి.. తన ఐడియాలు చూసి చిత్ర (శివాని నాగారం) అతణ్ని ఇష్టపడుతుంది. ఇంతలో బల్వంత్ అనారోగ్యం పాలవడంతో కృష్ణ ఆయన వ్యాపారాన్ని చూసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. దీంతో ఎంతో ఉత్సాహంగా తండ్రి ఆఫీసుకు వెళ్లిన కృష్ణకు అక్కడ జరిగే వ్యాపారం చూసి దిమ్మదిరిగిపోతుంది. ఇంతకీ బల్వంత్ వ్యాపారమేంటి.. దాని గురించి తెలిసిన కృష్ణ.. ఎలా రియాక్టయ్యాడు. దీని వల్ల చిత్రతో అతడికి వచ్చిన ఇబ్బందులేంటి.. చివరికి వీళ్లిద్దరూ కలిశారా లేదా అన్నది మిగతా కథ.

**కథనం–విశ్లేషణ:** కొన్ని సినిమాల్లో సన్నివేశాలు బాగానే అనిపిస్తాయి. ఎంటర్టైన్మెంట్ ఓకే అనిపిస్తుంది. కానీ సినిమాలో ఏదో ఒక జీర్ణించుకోలేని.. కన్విన్స్ కాలేని పాయింట్ ఏదో ఒకటి ఉంటుంది. మిగతా వ్యవహారం ఎంత పాజిటివ్ అనిపించినా.. ఆ పాయింట్ దగ్గర స్టక్ అయ్యామంటే ముందుకు సాగడం కష్టమనిపిస్తోంది. పచ్చి వెలక్కాయ గొంతులో పడ్డ ఫీలింగ్ వెంటాడుతూ ఉంటుంది. అందులోనూ సినిమా కోర్ కాన్సెప్టే అలాంటి పాయింట్ చుట్టూ తిరిగినపుడు.. మిగతా వ్యవహారం ఎంత బాగున్నా సరే.. సినిమాను పూర్తిగా ఆస్వాదించలేని పరిస్థితి తలెత్తుతుంది. ‘హే బల్వంత్’ సినిమా ఈ కోవకే చెందుతుంది. తెలుగు ప్రేక్షకులు బాగా అడ్వాన్స్ అయిపోయారని.. ఎంత బోల్డ్ కాన్సెప్ట్ అయినా అంగీకరించేస్తున్నారని కొత్త దర్శకుడు గోపీ అచ్చర ఒక సాహసోపేతమైన పాయింట్ తీసుకుని దాని మీదే ‘హే బల్వంత్’ను నడిపించాడు. ఐతే సినిమాలో కామెడీ చాలా వరకు వర్కవుట్ అయినా సరే.. కన్విన్స్ కాలేని ప్లాట్ పాయింట్ వల్ల ప్రేక్షకులకు మిశ్రమానుభూతి కలుగుతుంది. కామెడీకి ఎమోషన్ కూడా మిక్స్ చేయాలన్న ప్రయత్నం సత్ఫలితాన్ని ఇవ్వలేదు. కేవలం కామెడీ కోసమైతే మాత్రం ‘హే బల్వంత్’ను ఓసారి ట్రై చేయొచ్చు.

‘హే బల్వంత్’ ప్రోమోలన్నీ సినిమాలో హీరో తండ్రి చేసే బిజినెస్ ఏంటి అనే పాయింట్ చుట్టూ తిరగడం వల్లే ప్రేక్షకుల్లో ఈ సినిమా మీద ఒక క్యూరియాసిటీ కలిగింది. దాని గురించి లోతుగా చర్చించలేం కానీ.. అది సినిమాలోని పాత్రల్లాగే ప్రేక్షకులు కూడా జీర్ణించుకోలేని విధంగా ఉంటుంది. ఐతే దాని మీద వినోదం పండించాలనుకుంటే ఇబ్బందేమీ లేదు. నిజానికి ఆ నేపథ్యంలో కామెడీ కూడా బాగా వర్కవుట్ అయింది సినిమాలో. వీలైనంత మేర వల్గారిటీ లేకుండానే కామెడీ సన్నివేశాలు రాసుకున్నారు. సుదర్శన్.. వెన్నెల కిషోర్ లాంటి అదిరిపోయే కామెడీ టైమింగ్ ఉన్న ఆర్టిస్టులు తోడవడం.. వన్ లైనర్స్ కూడా బాగా పేలడంతో నవ్వులకు ఢోకా లేకపోయింది. హీరో హీరోయిన్ల పరిచయ సన్నివేశాలు.. ఆ తర్వాత వచ్చే ఎపిసోడ్లు సరదాగా సాగిపోయాయి. ప్రేమకథలో చెప్పుకోదగ్గ విశేషాలేమీ లేకున్నాన.. ప్రథమార్థంలో ‘హే బల్వంత్’ బాగానే టైంపాస్ చేయిస్తుంది. హీరో స్నేహితుడి పాత్రలో సుదర్శన్ పంచిన వినోదం ప్రథమార్థానికి అతి పెద్ద బలం. హీరో తండ్రి చేసే బిజినెస్ విషయంలో సస్పెన్స్ వీడి హీరో మైండ్ బ్లాంక్ అయ్యే ఎపిసోడ్.. ఆ తర్వాత కథానాయికకు తెలియకుండా మేనేజ్ చేసే ఎపిసోడ్లు.. ఇంటర్వెల్లో వచ్చే ట్విస్ట్.. వీటన్నింటినీ దర్శకుడు బాగా డీల్ చేశాడు. ప్రథమార్థం వరకు ప్రేక్షకులను బాగా ఎంగేజ్ చేశాడు.

కానీ ద్వితీయార్థంలో మాత్రం ‘హే బల్వంత్’ అంచనాలకు తగ్గట్లుగా సాగలేదు. హీరో తండ్రి చేసే బిజినెస్ మీద వినోదం వరకు ఓకే కానీ.. దాని మీద ఎమోషన్ కూడా వర్కవుట్ చేయాలని చేసిన ప్రయత్నమే పెద్దగా ఫలించలేదు. నరేష్ చేసిన తండ్రి పాత్రను ఎంత జస్టిఫై చేయాలని చూసినా సరే.. ప్రేక్షకులు కన్విన్స్ కావడం కష్టమే. పైగా ద్వితీయార్థంలో మెలో డ్రామా.. సెంటిమెంట్ ఓవర్ డోస్ అయిపోయిన ఫీలింగ్ కలుగుతుంది. కొన్ని సన్నివేశాలు మరీ ఫోర్స్డ్ అనిపిస్తాయి కూడా. సెకండాఫ్ లో కామెడీ కూడా పెద్దగా వర్కవుట్ కాలేదు. అన్ని పాత్రలనూ ఒక చోటికి తీసుకొచ్చి వాటి మధ్య కన్ఫ్యూజన్ క్రియేట్ చేసి కామెడీ పండించడానికి ప్రయత్నించడం చాలా సినిమాల్లో చూశాం. ఇక్కడ అది పెద్దగా వర్కవుట్ కాలేదు. ఆ సీన్లు బోరింగ్ గా అనిపిస్తాయి. ముగింపులో తండ్రీ కొడుకుల ఎమోషన్ మీద నడిపించిన సన్నివేశాలు ఓ మోస్తరుగా అనిపిస్తాయి. నరేష్ బాగా పెర్ఫామ్ చేస్తూ తన పాత్రను పండించడానికి గట్టి ప్రయత్నం చేసినా.. ఆ పాత్ర కన్విన్సింగ్ గా లేకపోవడం వల్ల కోరుకున్న ఎమోషన్ రావడం కష్టమే. మొత్తంగా చెప్పాలంటే టైంపాస్ కామెడీ కోసం ‘హే బల్వంత్’ను చూడచ్చు .

**నటీనటులు:** సుహాస్ కృష్ణ పాత్రను ఈజీగా చేసుకుపోయాడు. చాలా సింపుల్ గా పాత్రలో ఒదిగిపోయే తీరు ప్రేక్షకులకు నచ్చుతుంది. హీరోలా కాకుండా ఒక ముఖ్య పాత్రధారుల్లో ఒకడిలా కనిపిస్తాడతను. కామెడీ సీన్లలోనే కాక ఎమోషనల్ ఎపిసోడ్లలోనూ సుహాస్ బాగా చేశాడు. హీరోయిన్ శివాని నాగారం పాత్ర.. నటన ఆకట్టుకుంటాయి. ఆమె కామెడీ టైమింగ్ బాగుంది. మాది ఆర్థడాక్స్ ఫ్యామిలీ అంటూ ఆమె చెప్పే డైలాగ్.. దాని మీద నడిపించిన కామెడీ వర్కవుట్ అయింది. నరేష్ పాత్ర కథలో హీరోను డామినేట్ చేసే స్థాయిలో ఉంది. ఆయన పెర్ఫామెన్సుకు తిరుగులేదు. కామెడీ ఓ మోస్తరుగా అనిపిస్తుంది కానీ.. ఎమోషనల్ సీన్లలో ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారు. పతాక సన్నివేశాల్లో ఆయన బలమైన ముద్ర వేశారు. నెల్లూరు యాసలో సుదర్శన్ పంచులు సినిమాకు అతి పెద్ద బలం. అతను కనిపించినపుడల్లా నవ్వులు పండాయి. వెన్నెల కిషోర్ రెండు ఎపిసోడ్లలో నవ్వించాడు. అజయ్ ఘోష్.. హర్షవర్ధన్ ఓకే. నటిగా అరంగేట్రం చేసిన యాంకర్ ప్రశాంతి ప్రేక్షకులు ఊహించని పాత్రలో చక్కగా నటించి మెప్పించింది. అన్నపూర్ణమ్మ.. మిగతా ఆర్టిస్టులు అంతా ఓకే.

**సాంకేతిక వర్గం:** టెక్నికల్ గా ‘హే బల్వంత్’ పర్వాలేదనిపిస్తుంది. వివేక్ సాగర్ నేపథ్య సంగీతం ఉత్సాహభరితంగా సాగింది. పాటలు పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. మహిరెడ్డి ఛాయాగ్రహణం బాగుంది. నిర్మాణ విలువలు సినిమాకు సరిపడా స్థాయిలో ఉన్నాయి. రైటర్ కమ్ డైరెక్టర్ గోపి అచ్చరకు కామెడీ మీద మంచి పట్టున్న సంగతి అర్థమవుతుంది. తన డెబ్యూ మూవీ కోసం అతను చాలా రిస్కీ సబ్జెక్టును ఎంచుకున్నాడు. ఆ పాయింట్ మీద సినిమాలో సస్పెన్స్ మెయింటైన్ చేసిన తీరు.. రెండు ముఖ్యమైన ట్విస్టులతో ప్రేక్షకులను ఎంగేజ్ చేసిన తీరు బాగుంది. కానీ దీని మీద ఎమోషన్లను వర్కవుట్ చేయాలనుకోవడం.. సమాజానికి ఏదో సందేశం ఇవ్వాలనుకోవడం మాత్రం మిశ్రమానుభూతిని కలిగిస్తుంది. అక్కడే దర్శకుడు తడబడ్డాడు అనిపిస్తుంది. దర్శకుడు ఈ పాయింట్ తీసుకోవడం తప్పని అనలేం కానీ.. దాని మీద కామెడీని.. ఎమోషన్ ను కలపాలన్న ప్రయత్నమే పెద్దగా ఫలించలేదు.

# సిద్ధు, నవీన్‌ల దారిలో రామ్…!



ఎనర్జిటిక్ స్టార్ రామ్ గత కొన్నాళ్లుగా సక్సెస్ కోసం చేయని ప్రయత్నం లేదు. ఇస్మార్ట్ శంకర్ తర్వాత ఆ స్థాయి విజయం రామ్ చూడలేదు. గత నాలుగు ఐదేళ్లుగా రామ్ చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద వర్కౌట్ కావడం లేదు. గత ఏడాది ‘ఆంధ్రా కింగ్ తాలూక’ సినిమాతో రామ్ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమాకు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. రివ్యూలు కూడా పాజిటివ్‌గానే ఉన్నాయి. రామ్ నటనకు మంచి మార్కులు పడ్డాయి. దర్శకుడి యొక్క పనితనం కి కూడా మంచి మార్కులు పడ్డాయి. స్క్రీన్ ప్లే బాగుందని అంతా మెచ్చుకున్నారు. కానీ సినిమాకు కలెక్షన్స్ మాత్రం రాలేదు. చాలా మంది ఓటీటీలో సినిమాను చూసి వావ్ అన్నారు కానీ, థియేట్రికల్ రన్ సమయంలో మాత్రం అటువైపు వెళ్లలేదు. సినిమాకు ఎంత పాజిటివ్ రెస్పాన్స్ వచ్చినా ఓటీటీలో వచ్చే వరకు వెయిట్ చేద్దాం అన్నట్లుగానే ఉన్నారు.ఆంధ్రా కింగ్ తాలూక సినిమా తర్వాత రామ్ సన్నిహితుల వద్ద చాలా ఆవేదన వ్యక్తం చేశాడని ఇండస్ట్రీ వర్గాల టాక్. ఆ సినిమా తర్వాత కాస్త గ్యాప్ తీసుకున్న రామ్ తిరిగి కొత్త సినిమా పనిలో పడ్డట్లుగా తెలుస్తోంది. ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం తనకు నమ్మకస్తుడు అయిన దర్శకుడు కిషోర్ తిరుమల వద్ద రామ్ ఒక కథను తీసుకున్నాడట. ఆ కథ తో పాటు మరో కథను రామ్ ఇప్పుడు డెవలప్ చేసే పనిలో ఉన్నాడు. రెండు కథల పై వర్క్ జరుగుతోంది. రామ్ కి ఒక రైటింగ్ టీమ్ ఉంటుంది. ఆ టీమ్ ఇప్పుడు ఆ రెండు కథలను ఫైనల్ చేసే విధంగా సిట్టింగ్స్ లో ఉన్నారు. ఇక్కడ చెప్పుకోవద్ద విషయం ఏంటంటే కథ చర్చల్లో రామ్ ప్రధానంగా పాల్గొంటున్నాడు. అధికారికంగా ఈ సినిమా కు రామ్ రైటర్ గా వ్యవహరించబోతున్నట్లుగా ఆయన సన్నిహితులు, మీడియా సర్కిల్స్ వారి ద్వారా సమాచారం అందుతోంది.ఇప్పటికే నవీన్ పొలిశెట్టి, సిద్ధు జొన్నలగడ్డ వంటి యంగ్ హీరోలు కథ విషయంలో చాలా ఇన్వాల్వ్ అవుతారు. అంతే కాకుండా రైటింగ్ విషయంలో ఇద్దరు హీరోలు పూర్తి ఇన్వాల్వ్‌మెంట్ అవుతారని టాక్ ఉంది. టైటిల్ కార్డ్ పడకున్నా దర్శకత్వం సైతం ఈ హీరోలు చేస్తారు అనే టాక్ ఉంది. ఆ విషయం పక్కన పెడితే ఇప్పుడు రామ్ కూడా రైటింగ్ పై పూర్తి ఫోకస్ పెట్టాడని తెలుస్తోంది. చాలా సినిమాలు చేసిన అనుభవం ఉన్న రామ్ కి రైటింగ్ పై పట్టు ఉండటం చాలా కామన్ విషయం. అయితే పూర్తి ఇన్వాల్వ్‌మెంట్‌తో రైటింగ్ పై దృష్టి పెట్టడం ఎంతవరకు సాధ్యం అని కొందరు భావిస్తున్నారు. సినిమా షూటింగ్‌కి ముందు స్క్రిప్ట్ విషయంలో రామ్ ఇన్వాల్వ్‌మెంట్ ఉంటే మేకింగ్ సమయంలోనూ ఆయన ఇన్వాల్వ్‌మెంట్ ఉండే అవకాశం ఉంటుందని కొందరు అంటున్నారు. ఇప్పటి వరకు రామ్ తదుపరి సినిమా దర్శకుడు ఎవరు అనే విషయం లో క్లారిటీ రాలేదు.నవీన్, సిద్ధు సినిమాలకు దర్శకులు కొత్త వారు పని చేస్తారు. దాంతో వీరి ఇన్వాల్వ్‌మెంట్ ఎక్కువగా ఉంటుందని అంటారు. అందుకే రామ్ సైతం తన తదుపరి సినిమాకి కొత్త దర్శకుడిని తీసుకుంటే అన్ని విధాలుగా బాగుంటుంది అనేది ఆయన కాంపౌండ్ ఆలోచనగా తెలుస్తోంది. కేవలం రైటింగ్ విషయంలోనే కాకుండా నిర్మాణంలోనూ రామ్ పాత్ర ఉండే అవకాశాలు ఉన్నాయి. తన సొంత బ్యానర్‌లో రామ్ ఈ సినిమాను నిర్మించే యోచన చేస్తున్నాడని తెలుస్తోంది. స్క్రిప్ట్ ఫైనల్ అయ్యాక నిర్మాతలు ఎవరూ సెట్ కాకుంటే అప్పుడు రామ్ సొంతంగా రంగంలోకి దిగడం ఖాయంగా కనిపిస్తుంది. మొత్తానికి రామ్ ఈసారి సొంత ప్రయోగం చేయాలని నిర్ణయించుకున్నాడు. మరి ఈ ప్రయోగం ఎంతవరకు సఫలం అవుతుంది అనేది చూడాలి. రామ్ గత చిత్రాల ఫలితాలు కచ్చితంగా రాబోయే సినిమాపై ఉంటుంది. దాన్ని అధిగమించే విధంగా ఈ సినిమా ఉండాలి అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM